18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 09 జనవరి 2025 | పేజీలు 15

అట్టహాసంగా డాకు మహారాజ్

## ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఏర్పాట్లు

- ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- చిత్రయూనిట్, అభిమాన సంఘాల రాకతో సందడి వాతావరణం
- ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో సహకరించాలని విజ్ఞప్తి : ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం విద్య మేజర్ న్యూస్

సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాల క్రిష్ణ నటించిన డాకూ మహారాజ్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు అనంతపురం నగరంలో భారీ స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. నగరంలో శ్రీనగర్ కాలనీ లో అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో ఈ ఈవెంట్ గురువారం సాయంత్రం జరగనుంది. ఈ



కార్యక్రమంలో హీరో బాలక్రిష్ణతో పాటు ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేష్, హీరోయిన్లు, ఇతర సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొనున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ శాఖతో పాటు 02

## మిక్స్‌డ్ భూమితో రూ.కోట్లు "హాం"ఫట్

నమ్మిన ఫౌండర్‌కు వెన్నుపోటు.?



# పక్కా మోసగాడు..!!



- రూ.కోట్లు విలువైన విల్లాలతో పలువురు నేతలకు, అధికారులకు గాళం
- మీడియా ప్రకటన విభాగానికి బిల్లులు చెల్లించకుండా కుచ్చుటోపి..
- దర్యాప్తు, నిఘా, జీఎస్టీ శాఖ అధికారులకు కాసుల ముసుగు?
- ఓ మాజీ ప్రజా ప్రతినిధి సోదరుడికి హార్మోనిలో రెండు విల్లాలు, హైటెక్ సిటీలో రూ, 7.50 కోట్ల విల్లా.!
- నిఘాకు ముసుగేసి ఏపీ ఇంటెలిజెన్స్ విభాగానికి ఆఫర్లు.!

03

ఇతను పక్క మోసగాడు. ఏ వానకు ఆ గొడుగు అన్నట్లుగా ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ స్థానిక నేతలు, ఆ పార్టీల ముఖ్య నేతలకు, సంబంధిత శాఖ అధికారులకు ప్రభుత్వ భూమి కలిసిన అదే మిక్స్‌డ్ భూమితో ఏర్పాటు అయ్యే విల్లాలు బహుమతులుగా ఇస్తూ బాగా బలిసిన అధికారులను కాంత, కనకము, కాస్ట్లీ వైన్‌తో నల్ల ధనంతో ఆయన వైపుకు ఆహ్వానించడంలో దిట్టా.. అని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం.

రాప్తాడు, మేజర్ న్యూస్



ఆ నల్లధనం రూ.500 కోట్లు టచ్ చేస్తే ఆ రవి పరారే!



| | Extant | Customer Name | Mobile NO | Cost | To UTL | Cash | To GG | |
|---|---|---|---|---|---|---|---|---|
| [illegible] | 4.00 | K Sumanth | (+)13522227764 | 11,000,000 | | | 5,500,000 | [illegible] |
| 603 | 6.13 | Venkateshulu CI | 9440796841 | 12,500,000 | | 4,700,000 | | [illegible] |
| 603 | 6.13 | Ramesh | | 13,500,000 | | 3,500,000 | | [illegible] |
| 620 | 5.00 | V.Sujatha (Kadappa) | 9441474265 | 11,500,000 | 1,400,000 | 5,600,000 | | 4,500,000 |
| 621 | 5.00 | Kalyan Reedy | 9573515825 | 11,800,000 | | 7,000,000 | | 4,800,000 |
| 622 | 5.00 | DR.Jayachandra | 9491362663 | 11,500,000 | 2,900,000 | 3,100,000 | | 5,500,000 |
| 623 | 5.00 | DR.K.Chaitanya (Sravan Bank Employee) | 9573573443 | 11,800,000 | - | 5,600,000 | 3,732,000 | 2,468,000 |
| 625 | 5.00 | D.V.Murali Krishna Reddy (Kadapa) | 6300212705 | 11,200,000 | 2,300,000 | 1,100,000 | 4,230,000 | 3,570,000 |
| 626 | 5.00 | Sainath Reddy | | 5,900,000 | | 2,000,000 | | 3,900,000 |
| 627 | 5.00 | Hareesh Reddy | 9959970555 | 11,500,000 | | 11,250,000 | | 250,000 |
| 628 | 5.00 | Vijay Bhaskar Gowd C.I | | 9,400,000 | | 5,000,000 | | 4,400,000 |
| 629 | 5.00 | Bhargav | 9603759056 | 11,300,000 | 1,500,000 | 6,000,000 | 1,000,000 | 2,800,000 |
| 630 | 5.00 | Rasaputra Laksmi Bai | | 12,750,000 | 2,000,000 | 4,000,000 | 500,000 | 6,250,000 |
| 633 | 5.00 | Sravan Bangalore | 8712312413 | 15,000,000 | - | 11,800,000 | 1,000,000 | 2,200,000 |
| 634 | 5.00 | P.Sreenivasulu | 7723019648 | 10,000,000 | | 7,150,000 | | 2,850,000 |
| 635 | 5.00 | P Ranga Natha Reddy | 7780274730 | 12,500,000 | 1,300,000 | 5,500,000 | 2,500,000 | 3,200,000 |
| 636 | 5.00 | D.Uma Devi | 9440750672 | 11,800,000 | 2,300,000 | 6,000,000 | 1,500,000 | 2,000,000 |
| 637 | 5.00 | Malika | 9573573443 | 12,600,000 | - | 9,732,000 | 1,500,000 | 1,368,000 |
| 638 | 5.00 | R.Chandra Sekhar L&T | 9573087982 | 5,250,000 | 2,700,000 | - | | 2,550,000 |
| 639 | 5.00 | Ramagundu Venkatesh Gowd | | 12,500,000 | | 8,000,000 | | 4,500,000 |
| 640 | 5.00 | Lakshmi Narashimudu | 7799465348 | 11,650,000 | - | 8,000,000 | | 3,650,000 |
| 655 | 4.00 | Anjuman Sufrin | 9063316776 | 8,800,000 | - | 4,000,000 | | 4,800,000 |
| 656 | 4.00 | K.L.Srinivasa Reddy | 8121330021 | 8,800,000 | - | 3,400,000 | | 5,400,000 |
| 657 | 4.00 | Sangappa | | 9,200,000 | | | 800,000 | 8,400,000 |
| 658 | 4.00 | Lokananda Reddy | 7013025721 | 7,600,000 | 1,400,000 | 2,500,000 | | 3,700,000 |
| 660 | 4.00 | Narasingappa (DSP) | 9440796828 | 9,000,000 | - | 6,000,000 | | 3,000,000 |
| 661 / 662 | 6.00 | K Srinivasulu | | 12,000,000 | 1,800,000 | 6,000,000 | | 4,200,000 |
| 662 / 663 | 6.00 | Govindarajulu | | 12,000,000 | 1,800,000 | 6,675,000 | | 3,525,000 |
| 664 | 4.00 | Satya Narayana Nimmala | 9704251448 | 13,683,000 | 2,500,000 | 5,000,000 | 600,000 | [illegible] |
| 665 | 4.00 | Available | | - | | | | |
| 666 | 4.00 | Srihitha | 9160408060 | 9,500,000 | 1,600,000 | 3,860,000 | | [illegible] |
| 667 | 4.00 | Ravi Teja | 8897966127 | 9,500,000 | 1,200,000 | 4,600,000 | | [illegible] |
| | 5.00 | V Vijaya Lakshmi | 9849444369 | 14,100,000 | 1,500,000 | 8,600,000 | | |

మొదట్లో ఆ హార్మోనిసిటీ ప్రారంభంలో అదే అనంతపురం రూరల్ రాప్తాడు పరిధిలోని రాప్తాడు నియోజకవర్గం, కక్కలపల్లి రూరల్ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 248 -1బి, 248-1సీ, 248-1డి, 248-2, 248-3ఎ, 248-3 బి, 248-3సి, 248-4, 249- 2ఎ, 249- 2బి, 249-3ఎ,249-3బి, 249-4, 249-5 బి, 249-6, 249- 7,

వర్షాలు సకాలంలో కురవక

# మా రైతులు సర్వం నష్టపోయారు

- వేరుసెనగ, కంది, టమోటా, పప్పుశెనగ అన్ని పంటలకు నష్టం వాటిల్లింది
- మీరు ఆదుకోకపోతే.. రైతులు చాలా ఇబ్బందులు పడుతారు
- కేంద్ర కరవు బృందానికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి
- ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి మండలాలను కూడా కరవు మండలాల జాబితాలో చేర్చాలని మనవి

**రాప్తాడు, మేజర్ న్యూస్** : వర్షాలు సకాలంలో కురవక మా ప్రాంతంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని.. వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కేంద్ర కరవు బృందానికి విజ్ఞప్తి చేశారు. రాప్తాడు గ్రామ పరిధిలో బుధవారం సాయంత్రం ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం సభ్యులు అండర్ సెక్రెటరీ (ఐ.ఎఫ్.డి), రూరల్ డెవలప్మెంట్ జయంతి కనోజియా, హైదరాబాద్ డీటీఈ ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ డా.కె.పొన్నుసామి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత




తదితరలు పర్యటించారు. ముందుగా రైతు కొండప్ప పొలంలో కరవు పరిస్థితిని పరిశీలించి.. జరిగిన పంట నష్టం గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే సునీత అన్ని అంశాలను వివరించే ప్రయత్నం చేశారు. సీపీఐ నాయకులు కూడా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన పంట అయిన వేరుశెనగకు తీవ్ర వర్షాభావం వలన నష్టం వాటిల్లిందన్నారు. కీలకమైన సమయంలో 58రోజుల పాటు వర్షాలు రాలేదన్నారు. ఆ తర్వాత వర్షాలు మిగతా 4లో

కథనం-1




సప్తగిరి సర్కిల్

# విస్తరణకు గ్రహణం!

సప్తగిరి సర్కిల్లో రూ.లక్షల్లో అద్దెలు, అడ్వాన్స్ ల రూపంలో సంపాదించి పెడుతున్న ఆ షాపింగ్ కాంప్లెక్స్ ఇదే...

- వాహన రాకపోకలకు దినదిన గండం..
- వీడని ఆ నేతల వ్యక్తిగత స్వార్థం
- కూటమి ప్రభుత్వంపై ప్రజల ఆశలు నెరవేర్చే ఆ నేత ఎవరు?
- నాటి ఆ రహదారి మిగులు నిధులపై అనుమానాలెన్నో?




అనంతపురం, మేజర్ న్యూస్ : అనంత నగర నడిబొడ్డున ఉన్న సప్తగిరి సర్కిల్ ప్రధాన రోడ్డు విస్తరణకు గ్రహణం పట్టింది. నాటి వైసిపి ప్రభుత్వం లో అరకొరగా జరిగిన విస్తరణ పాత నందిని హెూటల్ సర్కిల్ వద్దకు రాగానే ఆగిపోయింది. అది కూడా మసీదు షాపు రూములు పోతాయన్న ఆలోచనతో కొందరు ఆ విస్తరణ జరగకుండా అప్పట్లోనే అడ్డుపడ్డారని తెలిసింది. అయితే ఇదే రహదారి విస్తరణ నడిమి వంక బళ్లారి రోడ్డు సమీపంలో కూడా రోడ్డుకు అడ్డంగా ఉన్న అమ్మవారి దేవాలయలను సైతం తొలగించి పక్కకు మార్చారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో రహదారులు వాహనాల రాకపోకలకు చాలా చక్కగా ఉంది. అయితే కేవలం సప్తగిరి సర్కిల్లో మాత్రమే రోడ్డు విస్తరణ జరగకుండా ఆగిపోవడానికి కారణం ఏంటని "మేజర్ న్యూస్" కాసింత పరిశీలన చేయగా పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ షాపు రూముల నుండి కేవలం ఒకరిద్దరు మాత్రమే వ్యక్తిగతంగా బాగుపడుతున్నారని, వీటి నుండి వచ్చే అడ్వాన్సులు బాడిగలు వారి వారి ఖాతాలకు మళ్లించుకుంటున్నారే తప్ప మిగతా 4లో

## దేవస్థానం భూములను పరిశీలించిన ఆలయాధికారులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : గత మూడు రోజులుగా భూములు పరిశీలనలో భాగంగా బుధవారం కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం ఖాజీపురం గ్రామ పరిధిలో ఉన్న దేవస్థానమునకు సంబంధించిన సర్వే నంబర్ 97లో గల 11ఎకరాల 96సెంట్ల భూమీ, చిప్పగిరి మండలం కుందనగుర్తి గ్రామ పరిధిలో సర్వే నంబర్ 515/ఎలో గల 24 ఎకరాల 10 సెంట్ల భూమిని మరియు చిప్పగిరి మండలం బిల్లోను గ్రామ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 200లో గల 2ఎకరాల 97సెంట్లు భూమిని, ఆలూరు మండలం మొలగవల్లి గ్రామ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 1033 గల ఉన్న 50 ఎకరాల 52 సెంట్ల భూములు చిప్పగిరి మండలం నంచర్ల గ్రామ పరిధిలో సర్వే నంబర్ 110 లో ఉన్న 12 ఎకరాల 08 సెంట్ల భూములను కౌలుదారులైన రైతులతో కలిసి ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కె వాణి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఓంకారం వెంకటేశ్వరుడు, ఆలయ పర్యవేక్షకులు పి వెంకటేశులు, ఆలయ సిబ్బంది తదితరులు పరిశీలించారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### ఎంజెపి విద్యాలయంలో క్రీడా సామాగ్రి పంపిణీలో రాయదుర్గం గ్రామీణ సీఐ కె. వెంకటరమణ



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్** : విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ అన్నారు. బుధవారం హీరేహాళ్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే విద్యాలయంలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డితో కలిసి క్రీడా సామాగ్రి పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తమ సమాజ అభివృద్ధి కోసం విద్యార్థుల తమ విధులు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సాంకేతిక అంశాలపై పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. విద్యాలయంలో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, విద్యాలయ ప్రిన్సిపల్ సాధిజ, హెడ్ కానిస్టేబుల్ వై గంగన్న విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో భూ సమస్యలను సరిదిద్దుతాం

### - ఉరవకొండ తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : గ్రామాల్లో అన్ని రకాల భూ సమస్యలను సరిదిద్దుతామని, తమ భూముల్లో ఎలాంటి అవకతవకులు చోటు చేసుకున్నా, అలాంటి బాధితులు వ్రాత పూర్వకంగా అధికారులకు అర్జీలు సమర్పిస్తే వాటిని పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని ఉరవకొండ తహశీల్దార్ ఎస్. మహబూబ్ బాషా తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ఇంద్రావతి రెవెన్యూ గ్రామంలో తహశీసిల్దార్ ఎస్ మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ 1910లో అందుబాటులో ఉన్న రికార్డులతోపాటు ఇప్పటివరకు ఉన్న అన్ని రికార్డుల ను వేదిక వద్ద ఏర్పాటు చేశామని, వాటిని పరిశీలిస్తే తమ భూముల్లో ఉన్న లోపాలను తెలుసుకోవచ్చన్నారు. రైతు భూములు తప్ప మిగతా భూములన్ని లాక్ చేసినట్లు, అలాంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ దురాక్రమణ, అన్యాక్రాంతం అయ్యేందుకు అవకాశం లేదన్నారు. గ్రామాల్లో చెరువు భూమి, దేవుని మాన్యం, వంక భూమి, గ్రామ కంటకం లాంటివి రిజిస్టర్ చేసుకునే అవకాశం ఉండదన్నారు. మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రీ సర్వే పేరుతో భూముల దస్త్రాలన్నీ తారుమారు చేసిందని, ఆ పార్టీ నాయకులు భూములన్ని కబ్జా చేశారని, అలాంటి దస్త్రాలను సరిదిద్దేందుకే కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే తహశీల్దార్ పవన్ కుమార్, దేవదాయ శాఖ ప్రత్యేక అధికారి కె. విజయ్ కుమార్, ఆర్ ఐ రామకృష్ణ, వీఆర్వోలు అరుణ, గోపాల్, పంచాయతీ కార్యదర్శి యుగంధర్, గ్రామ సర్వేయర్లు అనిల్, జయరాం, సురేంద్ర, రైతు సేవా కేంద్రం సిబ్బంది ఉష, దేవాదాయ శాఖ సిబ్బంది పురుషోత్తం, స్థానిక తెదేపా నాయకులు, మాజీ సర్పంచ్ ఓబులేసు, వాల్మీకి సుధాకర్, కాంగ్రెస్ నాయకులు ఓబులేసు, సంజప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేటి నుండి నక్కలపల్లి గ్రామంలో శ్రీ పోతన భాగవత సప్తాహ కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండల పరిధిలో నక్కలపల్లి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ పోతన భాగవత సప్తాహ కార్యక్రమం గురువారం నుంచి 7 రోజులపాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తెలిపారు. కార్యక్రమం వివరాలు గురువారం 9వ తేదీ ప్రథమ స్కంధం- అశ్వత్థామ పరీక్షన్మహారాజ ఘట్టం పాల్గొనే వారు శ్రీ విద్యానికేతన్ కనేకల్ క్రాస్ రెండవ రోజు శుక్రవారం 10వ తేదీ ధ్రువోపాఖ్యానం పాల్గొనే వారు నక్కలపల్లి గ్రామవాసులు అజామిళోపాఖ్యానం పాల్గొనే వారు ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నార్పల/ బుక్కరాయసముద్రం మూడవరోజు శనివారం 11వ తేదీ ప్రహ్లాద చరిత్ర పాల్గొనే వారు జ్ఞాన భారతి విద్యాసంస్థలు మరియు లిటిల్ రోజెస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కళ్యాణదుర్గం నాల్గవ రోజు ఆదివారం 12వ తేదీ గజేంద్రమోక్షం పాల్గొనే వారు నక్కలపల్లి గ్రామ వాసులు వామనావతారం పాల్గొనే వారు శ్రీ చైతన్య స్కూల్ కళ్యాణదుర్గం ఐదవ రోజు సోమవారం 13వ తేదీ శ్రీకృష్ణుని లీలలు పాల్గొనేవారు నక్కలపల్లి స్కూల్ చల్లులారగించుట పాల్గొనే వారు శ్రీ సాయి మారుతి గోనెహాళ్ కాళీయ మర్దనం పాల్గొనే వారు సన్రైజర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బెలుగుప్ప ఆరవ రోజు మంగళవారం 14వ తేదీ రుక్మిణి కళ్యాణం శమంత కోపాఖ్యానము మరియు నరకాసుర వధ పాల్గొనేవారు శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ బెలుగుప్ప ఏడవ రోజు బుధవారం 15వ తేదీ కుచేలోపాఖ్యానము మరియు బాణాసుర ఘట్టం పాల్గొనే వారు నక్కలపల్లి గ్రామ వాసులు పై కార్యక్రమాలన్ని శ్రీ సీత రామాం జనేయ దేవస్థానంలో పవిత్ర కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధతో జరుగుతాయని, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని తెలుగు పద్యాల సౌందర్యాన్ని పునర్జీవింప చేసేందుకు, విద్యార్థులను ప్రేరేపించేందుకు, మీరు కూడా పద్యాలు చదువవచ్చన్నారు. పై కార్యక్రమాలను గ్రామ పెద్దలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించబడునని తెలిపారు.



## అట్టహాసంగా డాకు మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు ఏర్పాట్లు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇతర విభాగాల వారు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. చిత్ర యునిట్ ఈవెంట్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. అర్బన్ నియోజకవర్గంలో ఈవెంట్ జరుగుతుండటంతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ఈవెంట్ ను గ్రాండ్ సక్సెస్ చేయాలన్న ఉద్దేశ్యంతో క్యాడర్ ను మొత్తం అప్రమత్తం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన పలు సార్లు మైదానాన్ని పరిశీలించారు. వీఐపీ గ్యాలరీలు, తారలు, ప్రజాప్రతినిధులు ఎంట్రీ అయ్యే మార్గాలను ఆయన పరిశీలించారు. అలాగే అభిమానుల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీలను కూడా చూశారు. జిల్లా ఎస్పీ జగదీష్ తో ఈవెంట్ కు సంబంధించి పలు అంశాల గురించి చర్చించారు. మరోవైపు చిత్ర యూనిట్, అభిమాన సంఘాల వారు పెద్ద ఎత్తున రావడం సందడి మొదలైంది. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు జిరాయతి గౌస్ మొద్దిన్, ఎన్ బికె హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్, ఇతర టీడీపీ నాయకులంతా ఈవెంట్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలో జరుగుతున్న ఈవెంట్ కావడంతో తాము ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు చెప్పారు. నేను కూడా మొదటి నుంచి బాలక్రిష్ణ అభిమానని.. ఏ సినిమా అయిన మొదటి నుంచే మొదటి షోనే చూడాల్సిందేనన్నారు. ఇప్పుడు అలాంటి నాయకుడి సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ మా నియోజకవర్గంలో జరగడం సంతోషంగా ఉందన్నారు. ఈవెంట్ కు మంత్రి నారా లోకేష్ తో పాటు తరాలంతా వస్తున్న నేపథ్యంలో తగిన భద్రతా ఏర్పాట్లు చేశారన్నారు. అయితే అభిమానులు, కార్యకర్తలు స్వీయ నియంత్రణ పాటించాలన్నారు. ముఖ్యంగా పాస్ ఉంటేనే ఇక్కడ అనుమతి ఉంటుందన్నారు. ఎవరూ తోపులాటలు కానీ లేదా ఇతర హడావుడి చేయవద్దన్నారు. ఇటీవల జరిగిన కొన్ని ఈవెంట్స్ లో జరిగిన పరిణామాలు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. అభిమానులు స్వీయ నియంత్రణ పాటించాలని.. క్రమ శిక్షణతో ఈవెంట్ ను సక్సెస్ చేసి అనంతపురంకి మంచి తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు.

## బెలుగుప్ప విద్యాశాఖ అధికారి కార్యాలయంకు గేట్ ఏర్పాటు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : స్థానిక విద్యాశాఖ అధికారి కార్యాలయాలకు ప్రధాన ద్వారం వద్ద గేటు ఏర్పాటు చేయడం జరిగింది. బెలుగుప్ప ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి ప్రస్తుత మండల విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి 25వేల రూపాయల సొంత నిధులతో పిల్లర్లు గేటు నిర్మించడం జరిగింది. ఆ గేటును ఎంఈఓ మల్లారెడ్డి, హరికృష్ణ ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానంతరం పూర్వ విద్యార్థి, ప్రస్తుత విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు బడికి రోజు రావాలనే మంచి ఉద్దేశంతో రెండు విభాగాల్లో47 మంది విద్యార్థులకు బుధవారం బహుమతులు అందించడం జరిగింది. ఇలాంటి మంచి పనులు చేస్తున్న ఎంఈఓ మల్లారెడ్డిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందము, బహుమతులు తీసుకున్న విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ ప్రాజెక్ట్ ఎగ్జిబిట్ పోటీలకు ఎంపికైన హానకనహాల్ విద్యార్థినులు

**కనేకల్లు, మేజర్ న్యూస్** : సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ ప్రాజెక్ట్ పోటీలకు కనేకల్ మండలం హనకనహాల్ విద్యార్థులు ఎంపికయ్యారు. వృద్ధుల కోసం మల్టీ యుటిలిటీ వాకింగ్ స్టిక్ అనేది వృద్ధులకు మరియు రోగులకు అనేక విధాలుగా ఉపయోగపరమైన ఈ పరికరం గుర్తింపు పొందిన దీనిని తయారుచేసిన గీతారెడ్డి మహాలక్ష్మి విద్యార్థులకు సదరన్ ఇండియా సైన్స్ పేరు ప్రాజెక్టు ఎగ్జిబిలిటీ రాష్ట్రస్థాయిలో వీరిని గుర్తించి బి శ్రీనివాస రావు ప్రాజెక్ట్ ఆఫీసర్ సర్వ శిక్ష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, యస్.సి.ఆర్.టి. డైరెక్టర్ క్రిష్ణా రెడ్డి గార్ల చేతుల మీదుగా జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రాలు అందుకుంటున్న కనేకల్ మండలం హనకనహాల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థినులు గీతా రెడ్డి, మహాలక్ష్మి. వీరు సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ ప్రాజెక్ట్ ఎగ్జిబిట్ రాష్ట్ర స్థాయి పోటీల్లో గ్రూప్ కేటగిరీలో ద్వితీయ స్థానంలో నిలిచి పాండిచ్చేరిలో జరిగే జాతీయ స్థాయి సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ ప్రాజెక్ట్ ఎగ్జిబిట్ పోటీలకు ఎంపిక అయ్యారు. వీరికి మార్గదర్శక ఉపాధ్యాయులుగా మేడా ప్రసాద్ వ్యవహరించారు.



## ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించేలా చర్యలు చేపట్టిన అధికారులు



**'సూర్య' వార్తకు స్పందన**

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్** : కదిరి-రాయచోటి బస్సులు సమయం పాలన పాటించకుండా వెళ్లడం, ఒకే సారి అన్ని బస్సులు సాయంత్రం వేళ అరగంటలోనే వెళ్లిపోవడంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందుల ను బుధవారం సూర్య దినపత్రిక నందు అబ్బో ఆర్టీసీ ప్రయాణం చాలా కష్టం అంటూ ప్రముఖంగా కథనాన్ని ప్రచురిం చడం జరిగింది. దీనితో స్పందించిన ఆర్టీసీ అధికారులు బుధవారం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ కూడా నందు ఆర్టిసి బస్సులు సమయ పాలన పాటించేలా డ్రైవర్లు, కండక్టర్లకు ఆదేశించారు. బస్సులకు కేటాయించిన సమయం కంటే ముందే వెళ్ళిపోతు న్నాడంతో ప్రయాణి కులు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు గుర్తించారు. డ్రైవర్లు సమయ వాళ్ళ పాటించాలని మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రజలు, ఉద్యోగులు బస్సు ప్రయాణం కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సూర్య పత్రిక నందు ప్రముఖంగా ప్రచురించడం.. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేయడంతో పాటు సూర్య పత్రికకు అభినందనలు తెలియజేశారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణి




**తాడిపత్రి మేజర్ న్యూస్**: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో తాడిపత్రి మండల పరిధిలోని ఆవు తిప్పాయలపల్లి జీవనాలయంలో ఉండు 52 మంది మానసిక వికలాంగులకు దుప్పట్లు ను బుధవారం పంపిణీ చేసినట్లు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వెంకట సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలం దృష్టిలో ఉంచుకొని దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాం లో సెక్రెటరీ రఫీ జోసఫ్ రెడ్డి, రంగప్ప సంజన,గిరి కుమార్,రమేష్ బాబు, రహీం మాబు, మరియు ఆలీ పాల్గొన్నారు.

# పక్కా మోసగాడు.!!

▸▸ మొదటి పేజీ తరువాయి

250-2, 250- 3, 252-4ఎ, 4బి, 252-5బిలతో పాటు మరికొన్ని ప్రభుత్వ భూములను కలుపుకొని ఉన్న సర్వే నెంబర్లలో దాదాపు 100 ఎకరాలకుపైగా వెలసిన ఈ హా..సిటీలో పలువురు పోలీసు అధికారులు, పలువురు ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ వైద్యులు, పలువురు రాజకీయ నాయకులతో పాటి పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు ప్రభుత్వానికి చూపని రూ. కోట్లాది రూపాయలు ఆ హా..సిటీలో ప్లాట్లు, విల్లాలు కొనుగోలుకు సంబంధించిన బాగోతం విధి. ఇదే విషయాన్ని వారి పేర్లు ప్లాట్ నెంబర్లతో పాటి విల్లాలను స్పష్టంగా "మేజర్ న్యూస్" అందరికీ అర్థమయ్యేలా వివరించి, పలు డాక్యుమెంట్స్ పొందుపరిచి పలు కథనాలు ప్రచురించింది. అయితే చర్యలు తీసుకోవాల్సిన జిల్లాలోని దర్యాప్తు, నిఘా సంస్థల వ్యవహార శైలి కంటి తుడుపు చర్యలకే నాటి, నేటి పాలకుల వత్తిళ్ల కారణంగా పరిమితం కావడాన్ని గమనించిన "మేజర్ న్యూస్ " ఉన్నతంగా ఏపీ స్థాయిలో ఇంటెలిజెన్స్ అధికారులు ఆరా తీసేలా చొరవ చూపింది. "మేజర్ న్యూస్" నేటి దినపత్రిక ప్రచురించిన కథనాలు... జూన్ 28న హా హా హా.. సిటీ పలు బ్యాంకుల్లో మాయా రుణాలు!, జూన్ 25 ఆట కదా కేశవా...! జూలై 2న రూ. 100 కోట్ల నల్లధనంపై ఏపీ ఇంటెలిజెన్స్ ఆరా!, జూలై 10న అందరూ దొంగలే!, హా సిటీలో ఉలిక్కిపడ్డ వైద్యులు, ఆ విల్లాల్లో ఎవరీ చందు, అసలుకే ఎసిరెట్టిన హార్మోని దొంగలు అంటూ పలు కథనాలను ఎంతో సాహసోపేతంగా ప్రభుత్వానికి రూ.కోట్లలో జరుగుతున్న నష్టాన్ని, ప్రభుత్వ ఆదాయపన్ను, జీఎస్టీ శాఖలకు ముసుగేసి సంపాదించుకుంటున్న వక్రమార్కుల అక్రమాస్తులను ప్లాట్ నెంబర్లు విల్లాలతో పాటు సర్వే నంబర్లను బహిర్గతం చేసింది. అయితే ఇందులో మరో విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఆ సర్వే నెంబర్లలోని ఆ భూములలో ప్రభుత్వ భూములు కూడా కలిసిపోయినట్లు తెలిసింది. ఈ వెంచర్ బయటకు చూడడానికి అక్రమాస్తిపరుల సొమ్ముతో అద్భుతంగా కనిపించినప్పటికీ వెనకవైపు ఎవరైనా పరిశీలిస్తే స్పష్టంగా ఇందులో ప్రభుత్వ భూమి కల్తీ ఉందని తెలిసిపోతుంది. ఇదే కాదు సుమీ బాగా నమ్మించి కార్బన్ హార్మోనిసిటీ ఫౌండర్ ను కూడా దొంగ లెక్కలతో నయవంచన ఆ బిల్డర్ చేశాడని తెలిసింది. పలు ప్రధాన పత్రికల్లో ఏ ప్రకటనలు అయితే నాయకులను మెప్పించేందుకు ఫోటోలు వేసి మరి వేశాడో ఆ పత్రికలకు కూడా ఆ యాడ్స్ మొత్తం బిల్లు చెల్లించకుండా రూ. లక్షల్లో ఇప్పటికీ బకాయి పెట్టాడని తెలిసింది. ఆ పసుపు నేతతో ప్రారంభించి... వైసిపి మాజీ ఎమ్మెల్యే సోదరుడికి రూ. కోట్లు విలువైన మూడు చోట్ల విల్లాలు ఈ హార్మోని సిటీకి మొదట బీజం జిల్లా టౌన్ ప్లానింగ్ కు సంబంధించిన ఓ



అధికారిణి చొరవతో హార్మోని పేరుతో అప్రూవల్ పొంది, ఆ సంబంధిత గ్రామపంచాయతీకి 10 శాతం భూమి ఇవ్వకుండా, ఓ మాజీ ప్రజాప్రతినిధి సోదరుడికి అదే హార్మోనిలో రెండు విల్లాలు , హైటెక్ సిటీలో రూ. 7.50 కోట్లు విలువైన ఓ విల్లా బహుమతిగా అందజేశారని తెలిసింది. ఈ హార్మోని కి సంబంధించిన భూముల్లో కూడా కొందరు భూ యజమానులకు తెలియకుండా దొంగగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిసింది. ఇదే విషయం అప్పటి ఇప్పటి జిల్లా కలెక్టర్, ఎస్పీ దృష్టికి కూడా పోయిందని తెలిసింది. దీనికి ముందు ప్రభుత్వంలో అనంతపురం జిల్లాలోని ప్రముఖ ముఖ్య పసుపు నేతను పట్టుకొని ఆయన ద్వారానే ప్రారంభోత్సవం చేసి, వైసిపి ప్రభుత్వం పోయిన తర్వాత మళ్లీ టీడీపీ ప్రభుత్వం రాగానే అధినేత, యువనేత ఫోటోలు పెట్టి మరి ఆయన జోలికి ఎవరు రాకూడదు అన్న భావనతో పత్రికలకు ఇచ్చిన ప్రకటనలకు కూడా డబ్బు చెల్లించకుండా టోకరా పెట్టిన మహా మాయగాడు ఈ రవి అని తెలిసింది. ఈయన ఎంత పెద్ద మోసగాడు అంటే ఇతని అవాకులు చవాకులు వింటే ఏ నిజాయితీ అధికారికైన నశాలం నెత్తికెక్కాల్సిందే చర్యలు తీసుకుంటాడు మరి.. ఏపీ ఇంటెలిజెన్స్ విభాగం నిఘా పెట్టిన విషయాన్ని గుర్తించి వారిని సైతం తన అక్రమ కాసులతో దారి మళ్లించా అంటూ బహిరంగంగా చెప్పుకుంటున్నాడని తెలిసింది. ఇదే కాదు జిల్లాలోని దర్యాప్తు, నిఘా, జీఎస్టీ, ఐటీ, పోలీస్ శాఖలోని పలువురు అధికారులకు సైతం ఈ హార్మోనిలో విలువైన విల్లాలు ఇచ్చాను తన జోలికి ఎవరూ రారు అన్నట్లుగా ఇతని వ్యవహార శైలి తయారైంది అని తెలిసింది. నిజంగా రాష్ట్రస్థాయిలో ఉన్నత అధికారులు కూటమి ప్రభుత్వం దృష్టి పెడితే ఈ హార్మోని సిటీలోని నల్లధనం వందల కోట్లు, ఇందులోని విల్లాల కోసం పెట్టిన అక్రమాస్తిపరుల భరతం ప్రభుత్వం పట్టినట్లేనని పలువురు ప్రముఖుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరింత సమాచారంతో మరో కథనంలో మీ "మేజర్ న్యూస్" ఈ హార్మోని సిటికీ సంబంధించిన వివరాలు తెలియజేస్తాము.

## తగ్గుపర్తి గ్రామంలో రీ సర్వే పై అవగాహన సదస్సు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో ఆర్బికే కార్యాలయంలో బుధవారం రీ సర్వే పై అవగాహన సదస్సు కార్యక్రమం తహసిల్దార్ షర్మిల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ఈ నెల 20 తేదీ నుండి రీ సర్వే కార్యక్రమం జరుగుతాయని రీ సర్వే జరుగుగ్రామం నందు గ్రామ సభలు జరిపి మరియు ర్యాలీ ద్వారా ప్రజలకు రీ సర్వే యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో రీ సర్వే కొరకు నాలుగు బృందాలుఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి బృందం కూడా ప్రతిరోజు 20 ఎకరాలు మాత్రమే సర్వే చేస్తారని సర్వే చేసే ముందు సంబంధిత రైతులకు నోటీసులు ద్వారా సమాచారం ఇవ్వబడుతుందని సర్వే సమయంలో రైతులందరూ తమ హక్కు పత్రాలుతో హాజరై రీ సర్వే కు సహకరించవలసిందిగా తహసిల్దార్ కోరడమైనది. అనంతరం గ్రామ ప్రజలు రైతుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఆర్ఎస్డిటి సురేఖ, మండల సర్వేయర్ ప్రభాకర్, విఆర్వో ప్రదీప్, సుమిత్ర సర్పంచ్ వెంకట నాయుడు, వైస్ ఎంపీపీ పుష్పావతి, స్టోర్ డీలర్లు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ డ్రైనేజి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



యల్లనూరు,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని యల్లనూరు మండల కేంద్రంలో రూ.16లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజి కాలువ పనులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ భూమి పూజను నిర్వహించారు.53 లక్షల రూపాయలతో చేబట్టిన సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామాల్లో దాదాపు 4,500 వేల కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేస్తుండటం ప్రజలచే మన్ననలు పొందడం చాలా సంతోషమని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ లోపు నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రజలతో మమేకమై, ప్రజలు తెల్పిన సమస్యలు వింటూ, గ్రామంలో అనేక చోట్ల మరియు జెడ్పీ హై స్కూల్ దగ్గర అద్వాన్నంగా ఉన్న డ్రైనేజి వ్యవస్థను గమనించారు. వెంటనే సంబంధించిన అధికారులు వెంటనే డ్రైనేజీలు శుభ్రం చేయాలని ఆదేశించారు.డ్రైనేజీ సమస్య పై స్పందించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తీరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మోపిడి గ్రామంలో రెవెన్యూ సదస్సు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మోపిడి రెవెన్యూ గ్రామంలో తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి భూ వివాదాలు, భూ సమస్యలు ఉన్నా బాధితులు వాటిని వ్రాత పూర్వకంగా అర్జీలు సమర్పిం చాలని సూచించారు. వాటిని పరిశీలించి సమస్యను సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. భూమి తమ స్వాధీనంలో ఉండాలని, వాటికి సంబంధించి హక్కు పత్రాలు కలిగి, వాటి వివరాలు రికార్డుల్లో నమోదయి ఉంటే ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావని తహసిల్దార్ గుర్తు చేశారు. గతంలో రీ సర్వే తో కొన్ని సమస్యలు నెలకొన్నాయని, అలాంటి వాటిని అర్జీల రూపంలో తమ దృష్టికి తీసుకొస్తే, వాటిని మళ్లీ రీ సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే తాసిల్దార్ పవన్ కుమార్, దేవదాయ శాఖ ప్రత్యేక అధికారి కె. విజయ్ కుమార్, ఆర్ఐ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి వంశి, వీఆర్వోలు అరుణ, గోపాల్, సర్వేయర్ సంతోష్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు పరిమళ, మాజీ సర్పంచ్ జంగడి గోవిందు, వన్నూరు స్వామి, ఏపీ కౌలు రైతు సంఘం నాయకులు మధుసూదన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 500 సంవత్సర కాలం నాటి చింతల వెంకటరమణ స్వామి దేవాలయానికి పూర్వవైభం

### -ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్





తాడిపత్రి మేజర్ న్యూస్: పట్టణంలోని 500 సంవత్సరం క్రితం కాలం నాటి అతి పురా తనమైన చింతల వెంకటరమ ణ స్వామి ఆలయం ని కి పూర్వవైవం తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈనెల 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వ హించేందుకు సిద్ధమయ్యారు. దేవాలయ ప్రాంగణం మొత్తం రంగురంగుల ఎల్ఈడి విద్యుత్ దీపాల తో అలంకరించారు.ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం కోసం ప్రత్యేక కార్యచరణ మొదలుపెట్టారు. ఆలయ ప్రహరీ గోడ చుట్టుపక్కల రోడ్డుకు ఇరువైపులా ఉన్న మట్టి కుప్పలను తొలగించి వాటి స్థానంలో సిమెంట్ రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు. దేవాలయానికి పూర్వవైవం తీసుకొచ్చేందుకు తండ్రి, కొడుకుల అపర్నిసలు చేస్తున్న కృషిపై పట్టణవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**త్వరగా పనులు పూర్తి చేయండి.. ఒక్కరు సహకరించాలి :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం చేపడుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆలయ కమిటీ సభ్యులను మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి కోరారు.ఈ సందర్భంగా ఆయన ఆలయంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను బుధవారం పరిశీలించారు. భక్తులు ఇబ్బంది పడకుండా సౌకర్యవంతంగా దర్శనం చేసుకోవడానికి వీలుగా ఉండేందుకు ఏర్పాట్లు చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్వి రవీంద్రారెడ్డి, సూర్యముని, కాంట్రాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించండి : ఎంపీడీవో లక్ష్మీనారాయణ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : విధులకు సక్రమంగా హాజరై ప్రజలకు అందుబాటులో ఉండి వారు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని సచివాలయ సిబ్బందికి ఎంపిడిఓ లక్ష్మీనారాయణ సూచించారు. మండల పరిధిలోని తగ్గుపర్తి కాలువపల్లి సచివాలయాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం రికార్డులను, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ ప్రతిరోజు క్రమం తప్పకుండా సకాలంలో విధులకు హాజరై ప్రజలు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు సచివాలయ సిబ్బంది విధులకు గై హాజరైతే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వర్లశంకర్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గరుగుచింతలపల్లి చెరువుకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



పుట్లూరు,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలం కోమటికుంట గ్రామంలో గరుగుచింతలపల్లి చెరువుకు హెచ్.ఎల్.సి కాలువ నీటిని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ విడుదల చేశారు.గత ఐదు సంవత్సరాలుగా ఎప్పుడు చూడని నీళ్లను చూస్తుంటే రైతుల కళ్ళల్లో ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలియజేశారు.గత రెండు మూడు నెలలుగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి రైతులంతా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

### విద్యార్థులకు ఎమ్మెల్యే కాలవ సూచన

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రాయదుర్గం పట్టణంలోని వాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం క్రీడా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను కేవలం విద్యకే పరిమితం చేయకుండా క్రీడల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. క్రీడలు దినచర్యలో ఓభాగం అయ్యేలా ప్రతి విద్యార్థి ప్రయత్నించాలన్నారు. ఉదయం లేవగానే పుస్తకాలు టీవీ, సెల్ ఫోన్ల తో కాలక్షేపం చేసే బదులు మైదానంలో కాసేపైనా ఆడుకోగలిగితే దేహదారుఢ్యం పెంపొందించు కోవచ్చన్నారు. ఆటవిడుపు కోసం క్రీడల్లో పాల్గొంటే మానసిక బలం చేకూరుతుందన్నారు. తమపై తమకు ఆత్మ విశ్వాసం ఏర్పడితే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించటానికి వీలుంటుందన్నారు. పాఠశాల యాజమాన్యం ఉత్తమ క్రీడాకారులు తయారైయేలా మరింత శ్రద్ధపెట్టి ప్రోత్సహించాలన్నారు. మంచి ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తీర్చిదిద్దగలిగితే రాయదుర్గానికి పేరు, ప్రఖ్యాతులు తెస్తారన్నారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలసిబ్బంది,విద్యార్థులతల్లితండ్రులు, టిడిపినాయకులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన దేవాలయం



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం అంతరంగ గ్రామంలో అతి పురాతనమైన లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా, ఉత్తర ద్వారం ద్వారా దర్శనానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భారీ ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకోవడానికి దూర ప్రాంతాల నుండి తరలివస్తారని తెలిపారు. శుక్రవారం ఉదయం 5గంటల నుండి దర్శనానికి అనుమతిస్తున్నట్లు, ఉత్తర ద్వారం దర్శనానికి భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## అంగన్వాడిలు సమయపాలన పాటించాలి

### - సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో వాటి నిర్వాహకులు సమయపాలన పాటించాలని సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి తెలిపారు. బుధవారం స్థానిక మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు కార్యాలయంలో సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బందితో కలిసి సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి సమీక్ష సమావేశం నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తలు సమయానికి కేంద్రాలకు వెళ్లాలని, అంగన్వాడి కేంద్రాల్లో విధిగా పరిశుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. చిన్నారుల హాజరు, పౌష్టికాహారం తో పాటు అన్ని వివరాలను సక్రమంగా రికార్డుల్లో నమోదు చేయాలని చెప్పారు. కేంద్రాల పరిధిలోని తొలిసారి గర్భం దాల్చిన మహిళలు, బాలింతల గృహ సందర్శనలు జరిపి వారికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపారు. భవిష్యత్తులో నిర్దేశిత వయసు రాకమునుపే బాల్య వివాహాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. పోషణ వాటిక కింద మంజూరైన 22 అంగన్వాడి కేంద్రాలలో పండ్ల మొక్కలు, ఆకుకూరల తోటల పెంపకానికి కృషి చేయాలని, వాటిని గర్భిణి, బాలింతలకు ఆహారంగా అందజేయాలని తెలిపారు. నెలలో ఒకసారి బాల్య వివాహాల నియంత్రణ చట్టంపై కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. 11 ఏళ్ల నుంచి 18 ఏళ్ల లోపు డ్రాప్ అయినా బాల బాలికలను గుర్తించి, వారితో సచివాలయం వారీగా గ్రూప్లను ఏర్పాటు చేసి, వారికి అవసరమైన సలహాలను ఇచ్చి సహకరించాలన్నారు. ప్రతి కేంద్రంలో ప్రీ స్కూల్ కార్యాలయాలు సిలబస్ ప్రకారం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సిడిపిఓ ఎల్లమ్మ, సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రి పారిశుధ్యానికి

# అవినీతి కంపు

- ఎలుకలు, పాములతో రోగుల సావాసం
- ఫాగింగ్ ఊసే లేదు..
- మున్సిపాలిటీ మందే దిక్కు
- పేద ప్రజల ప్రాణాలు గాలిలో..
- క్లోరో తప్ప మరో మందు ఎరుగని వైనం
- రంధ్రాల మాటున అవినీతి
- పర్యవేక్షించని ఉన్నతాధికారులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులు పాములు ఎలుకలు, విషపు పురుగులతో సావాసం చేసే పరిస్థితి నెలకొంది. గైనిక్ లేబర్ వార్డ్ తో పాటు పీడియాట్రిక్ ఎస్ ఎన్ సి యు వార్డు సమీపంలో ఎటు చూసినా ఎలుకలు పాములు రంధ్రాలను చేసి తమ సావాసాలను అక్కడే ఏర్పాటు చేసుకున్నాయి. పెస్ట్ కంట్రోల్ విభాగం కేవలం తూతూ మంత్రంగా వ్యవహారాన్ని కొనసాగిస్తుంది. పర్యవేక్షించాల్సిన అధికారులు తమ కార్యాలయం దాటి రాకపోవడం, వారి మామూల మత్తులో ఉండడంతో ఈ వ్యవహారం మొత్తం పేద ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది.

### ఆసుపత్రి పారిశుధ్యానికి అవినీతి కంపు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా విభాగాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పారిశుద్ధ్య పనులలో భాగంగా ఆయా అత్యంత ప్రమాదకరమైన వార్డులలో ప్రత్యేకించి ఎలాంటి పురుగు చేరకుండా పిచికారీ చేయాలి. కానీ అందులో అత్యంత నాణ్యత ప్రమాణాలు కలిగిన కెమికల్ ను వాడాల్సి ఉంది. కానీ వారు కేవలం నీటితో స్ప్రేయింగ్ చేసి చేతులు దులుపుకుంటున్నారు. వీటికి సంబంధించి బిల్లులు మాత్రం ప్రతి నెల లక్షలకు లక్షలు వెచ్చించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన నిధులను కాంట్రాక్టర్కు దోచిపెడుతున్నారు. అడిగే వరు దిక్కు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి దాపురించింది. దీనికి తోడు పర్యవేక్షించాల్సిన అధికారులు చుట్టపు చూపుగా కూడా వాటిని పర్యవేక్షించకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహారం కొనసాగుతోంది.

### ఎటు చూసినా రంధ్రాలే...

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో పేద ప్రజల ప్రాణాలకు చేటు కలిగించే ఎలాంటి ప్రాణహాని కలిగించే జంతువులను రూపుమాపేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నాణ్యతా ప్రమాణాలతో పేస్ట్ కంట్రోల్ వారు పూర్తిస్థాయిలో పారిశుద్ధ్యం చేయించాలి. కానీ కనీసం ఎలుకలు చచ్చేందుకు బ్రెడ్ తో కూడిన కెమికల్ వేసి వాటిని పూర్తిగా నివారించాలి. అదేవిధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో దోమల నివారణ కోసం ఎప్పటికప్పుడు తప్పనిసరిగా ఫాగింగ్ చేయాల్సి ఉంది. ఇవన్నీ కనీసం కూడా పాటించకుండా సంబంధిత కాంట్రాక్టర్ కు దోచిపెట్టి అధికార యంత్రాంగం చేతులు దులుపుకుంటుంది. వారి మామూల కోసం బిల్లులను చేసి వారికి దోచిపెడుతున్నారు. ఫాగింగ్ చేయాలంటే నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న వాకింగ్ మిషన్ అక్కడి సిబ్బంది దిక్కుగా మారారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్నతాధికారుల నిర్లక్ష్యపు నీడలో ఈ వ్యవహారం కొనసాగుతోంది. పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో వీటిపై నగరంలోని ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఉన్నతాధికారుల పెద్దల సమక్షంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఓ చూపు చూడండని ఆసుపత్రికి వచ్చే రోగులు కోరుతున్నారు.

### సిబ్బందికి వేధింపుల పర్వం

సంబంధిత శాఖకు సంబంధించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ కళాశాల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఈ విభాగంలో సిబ్బంది పనిచేస్తున్నారు. వారిని సంబంధిత సూపర్వైజర్ ఇష్టానుసారంగా వాడుకొని వారి పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నాడని తీవ్రస్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. విధులకు హాజరైన హాజరుకాలేదని వారిపై ఒత్తిడి చేసి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. అతనిపై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో దోచుకున్నోనికి దోచుకున్నంత అన్న సామెత బాగా సరిపోతుంది.

### పర్యవేక్షించని అధికారులు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో పర్యవేక్షణ అధికారులు కరువయ్యారు. ఆయా విభాగాలకు సంబంధించి జరుగుతున్న పారిశుద్ధ్యం ఇతర వ్యవహారాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు కరువయ్యారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యులే కాదు వైద్యులను పర్యవేక్షించే అధికారులు కూడా కరువయ్యారు. ఆసుపత్రికి పదకొండు గంటలకు రావడం ఒంటిగంటకు వెళ్ళిపోయే ఉన్నతాధికారులు వందల సంఖ్యలో ఉన్నారంటూ పెద్ద సంఖ్యలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వర్షాలు సకాలంలో కురవక మా రైతులు సర్వం నష్టపోయారు

▸▸ మొదటి పేజీ తరువాయి




వచ్చి పంట పచ్చగా మారినా లోపల విత్తనం లేకుండా పోయింది. కందిపంట కీలక దశలో ఉన్న సమయంలో వర్షాలు ఎక్కువై తెగుళ్ళ వ్యాపించి రైతులు తీవ్రంగా నష్టయారన్నారు. పప్పుశెనగ, టమోటా పంటది కూడా దాదాపు ఇదే పరిస్థితి అన్నారు. వర్షాల ఆధారంగా కరవు ప్రాంతాలు చూడవద్దని.. కీలకమైన సమయంలో వర్షాలు లేక పంటలు కోల్పోయారన్నారు. మరోవైపు ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి మండలాల్లో పంట నష్టం తీవ్రంగా ఉందని.. కానీ వాటిని కరవు మండలాలుగా ప్రకటించలేదన్నారు. వీటిని కరవు మండలాల జాబితాలో చేర్చాలన్నారు. మరోవైపు పీఏబిఆర్ ద్వారా రాప్తాడు, ధర్మవరం ప్రాంతాలకు సరిగా నీరందడం లేదన్నారు. వర్షాలు బాగా వచ్చి రిజర్వాయర్ లో నీరు ఉన్నా.. తమ ప్రాంతాల్లోని చెరువులకు నీరందించలేదన్నారు. ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గానికి ప్రతి సారి అన్యాయం జరుగుతోందన్నారు. జిల్లా కలెక్టర్ ఈసారైనా తమ ప్రాంతానికి పూర్తి స్థాయిలో నీరు వచ్చేలా చూడాలన్నారు. 2టీఎంసీలు అదనంగా నీరు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు అనంతపురం జిల్లా వంటి ప్రాంతంలో 20ఎకరాలు ఉన్నా.. ఆ రైతును ధనిక రైతుగా చూడలేమన్నారు. పైగా వారికొచ్చే నష్టం ఎక్కువగా ఉంటుందన్నారు. అందుకే ఈ ప్రాంతంలో 10ఎకరాలు ఉన్న రైతులకు కూడా డ్రిప్, స్ప్రింక్లర్లు 90శాతం సబ్సిడీతో ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. మరోవైపు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, రైతులు చెప్పిన అంశాలను సెంట్రల్ టీంకు వివరించామని..వారు కూడా పరిస్థితిని ప్రత్యక్షంగా చూశారన్నారు. రైతులను తగిన సాయం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేసిన అంశం మీద కలెక్టర్ మాట్లాడుతూ పీఏబిఆర్ నీటి ప్రవాహం తగ్గిన విషయంలో వెంటనే వెళ్లి పరిశీలించాలని ఆర్డీఓ కేశవనాయుడుని ఆదేశించారు. కలెక్టర్ సూచన మేరకు ఆర్డీఓ కేశవ నాయుడు గోళ్లపల్లి సమీపంలోని పీఏబిఆర్ కాల్వలో ప్రవాహన్ని పరిశీలించారు. నీరు ఎంత మేర వస్తోంది.. ఎందుకు ప్రవాహం తగ్గిందన్న అంశాల గురించి కలెక్టర్ కు వివరించనున్నట్టు ఆయన తెలిపారు.

## సప్తగిరి సర్కిల్ విస్తరణకు గ్రహణం!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆ కులస్తులకు వీటి నుండి ఒరిగింది ఏమీ లేదని తెలిసింది. అసలు ఈ వాణిజ్యసముదాయల నుండి వ్యక్తిగతంగా లబ్ధి పొందుతున్న ఆ నేతలు ఎవరూ? ఈ షాపుల నుండి నెలసరి వస్తున్న అద్దెలు ఎంత? ఏ ఖాతాకు మళ్లిస్తున్నారు. అసలు విస్తరణ జరగకుండా అడ్డుపడుతున్న వారెవరు అన్న మరిన్ని విషయాలు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియాల్సి ఉంది. ఇది ఇలా ఉంటే ఈ రహదారి విస్తరణ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ కి సంబంధించి గత ప్రభుత్వ హయాంలో వందల కోట్లు మంజూరు అయ్యాయి. అయితే సప్తగిరి సర్కిల్ విస్తరణ జరగకుండానే నిధులు ఏమైనా డ్రా చేశారా, ఒకవేళ నిధులు మిగిలి ఉంటే ఆ నిధులు ఎన్ని కోట్లు ఉన్నాయి. ఎంతకాలంలోపు అవి వినియోగించకుంటే కనుమరుగయ్యే అవకాశం ఉంది. లక్షలాది మంది అనంత అర్బన్ ప్రజలకు ఉపయోగపడే ఆ రహదారి విస్తరణ జరిగేలా




చూడాలని కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఆశ పెట్టుకున్నారని తెలిసింది. మరి ఈ విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులు ఏం మేరకు స్పందిస్తారు, జనం ఆశలను నెరవేర్చే ఆ నేత లు ఎవరు అన్నది తెలియాల్సి ఉంది. ఈ సప్తగిరి సర్కిల్ విస్తరణకు సంబంధించిన మరిన్ని వివరాలు మీ "మేజర్ న్యూస్" నేటి దినపత్రిక సూర్య మరో కథనంలో పాఠకులకు వివరించే ప్రయత్నం చేస్తుంది.

## శనేశ్వర స్వామి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్ట్ చెయ్యాలి

**హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో మోతుకపల్లి గ్రామంలో గుర్తు తెలియని దుండగులు శనీశ్వర స్వామి వారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగిందని ఈ సందర్భంగా పట్టణంలో హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి శనీశ్వర స్వామి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి న్యాయం చేయాలని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పోలీసు వారు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా దుండగులను పట్టుకొని శిక్షించి న్యాయం చేస్తామని తెలిపారని హిందూ ప్రజా సంఘాల ఐక్యవేదిక కమిటీ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, హిందూ సంఘాల నాయకులు కార్యకర్తలు, మోతుకపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హరిజన హాస్టల్‌కు ప్రహరీ గోడ నిర్మించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని సాయి నగర్ హరిజన హాస్టల్ కు ప్రహరీ గోడ నిర్మించి, హాస్టల్ స్థలం కబ్జాకు గురవకుండా చర్యలు తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ కు జిల్లా ఎస్సీ, ఎస్టి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు బుధవారం విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఇంజనీరింగ్ సెక్షన్ కి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్ భవనంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగా రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు కడదర గుంట రామచంద్ర, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ రామన్న పాల్గొన్నారు.

## దేవాలయంలో పర్యాటకులకు వైద్య సేవలు

**– శని, ఆదివారాలలో ఆలయావరణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపు**

**–ప్రత్యేక చొరవ చూపిన ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్**



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి దేవాలయం అలాంటి ఆలయానికి వచ్చే వేలాదిమంది పర్యటకుల కోసం ఎన్నో ఏర్పాట్లు చేస్తూ అందరినీ ఆకర్షించే విధంగా దేవాలయ కీర్తిని చాటుతున్న ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ మరో అడుగు ముందుకేసి రాయలసీమలోని ఎన్నో ప్రాంతాలలో సందర్శనకు వచ్చిన పర్యాటకుల ఆరోగ్యం పై దృష్టి పెట్టి జిల్లా ఆరోగ్యశాఖ అధికారులతో ప్రత్యేక సంప్రదింపులు జరిపి పర్యాటకులు ఎక్కువగా వచ్చే శని ఆదివారం రోజుల్లో మెడికల్ క్యాంపు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టారు. అయితే ఆరోగ్య శాఖ నుండి అధికారకంగా బుధవారం ఉత్తర్వులు వచ్చాయి. దీనిపై ఆనందం వ్యక్తం చేసిన చైర్మన్ రమా నందన్ పర్యాటకులకు ఎలాంటి అలసట కలగకుండా ప్రవేట్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో కుందుర్పిలో స్థానిక పోలీస్ స్టేషన్లో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్లను బుధవారం ఆవిష్కరించారు. స్థానిక ఎస్సై జీవీ నగేష్, హెడ్ కానిస్టేబుల్ అక్కలన్న పలువురు కానిస్టేబుల్ చేతుల్లో మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు.

## మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన మండల నాయకులు



పామిడి. మేజర్ న్యూస్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లో చికిత్స పొందుతున్న గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు వై.వెంకటరామిరెడ్డి డిశ్చార్జ్ అయి హైదరాబాద్ లోని నివాసంలో విశ్రాంతి తీసుకొనుచున్నందున పామిడి మండలంలోని వైయస్ఆర్ పార్టీ ప్రముఖ నాయకులు బుధవారం వెళ్లి ఆయనను పరామర్శించారు.ఆరోగ్యం యొక్క పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆనగరంలోని ప్రముఖ దేవాలయాలు వెంకటేశ్వరస్వామికి, పెద్దమ్మదేవతకు పూజలు నిర్వహించి,త్వరగా మానాయకుడు మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఆరోగ్యం కుదుట పడాలని దేవతలను కోరినట్లు వారు తెలిపారు.ఈకార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కృత్రిమంగా పెమ్మక చెన్నకేశవరెడ్డి, సర్పంచులు, చంద్రశేఖర రెడ్డి, తేజా రెడ్డి,నాగేశ్వరరెడ్డి నరసింహుడు రామ్మోహనరెడ్డి, పార్వతీశ్వర రెడ్డి, రామచంద్రారెడ్డి, నాగేష్ యాదవ్, భాస్కరరెడ్డి, భీమా, కిషోర్, తదితరులు పాల్గొన్నారు

# తాడిమర్రిలో కేంద్ర కరువు బృందం పర్యటన



**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** తాడిమరి మండల కేంద్రం సమీపంలోని ఈద్గా పరిసరాల్లో రైతు గంగలకుంట గోపాల్ రెడ్డి తోట నందు కేంద్ర బృందం జొన్న పంట పరిశీలించి అనంతరం మేడిమాకలపల్లి భాస్కర్ తోటలోని ఉలవ పంటను పరిశీలించారు .అనంతరం కేంద్ర బృందం డాక్టర్ కె పొన్ను స్వామి డైరెక్టర్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ హైదరాబాద్. డాక్టర్ జయంతి కనోజియా సెక్రటరీ రూరల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో రైతులతో సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాడిమర్రి మండల రైతులు గంగులకుంట గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు కూలీల ఖర్చు ఎక్కువగా అవుతోందని ,పెట్టుబడి అధికంగా పెట్టాల్సి వస్తోందని ఫలితంగా కూలీల ఖర్చుతో పంట పెట్టుబడి విపరీతంగా పెరిగి మార్కెట్ ధర లేక రైతులు పండిన పంటను అమ్ముకొని వాటిని ద్వారా లాభాలు పొందలేకపోతున్నారని కావున కరువు బృందం వారు కూలీలను ఎన్ఆర్జిఎస్ లో భాగంగా రైతుల పంట పొలాలకు అనుసంధానించితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని అదేవిధంగా వ్యవసాయం అభివృద్ధి పథంలో నడిచి లాభదాయకంగా ఉంటుందని ఆయన తన అభిప్రాయాన్ని తెలిపారు . సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు నిడిగల్లు భూషణ మాట్లాడుతూ పిఎబిఆర్ కుడి కాలువ 120 కిలోమీటర్లు టోలెన్డ్ లో భాగమైన చివరి చెరువులైన ఎం అగ్రహారం తదుపరి తాడిమెరి పడమర తూర్పు చెరువులకు సకాలంలో నీరు అందించి రైతులను ఆదుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం బిల్లే చంద్రమోహన్ మాట్లాడుతూ రైతులు పెట్టుబడి వ్యయం పెట్టలేక చాలామంది వ్యవసాయం చేయలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు ఆర్డిఓ మహేష్, జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు , జిల్లా ఉద్యాన వన అధికారి చంద్రశేఖర్, జిల్లా ప్రణాళిక అధికారి విజయకుమార్, జిల్లా పట్టు పరిశ్రమ అధికారిని పద్మమ్మ, పీడిఎన్ఆర్జిఎస్ విజయప్రసాద్ ,పిడి ఏపీఎంఐపి సుదర్శన్, తాసిల్దార్ భాస్కర్ రెడ్డి ,ఎంపీడీవో ఏ వెంకట రంగారావు, , తెదేపా మండల నాయకులు పక్కిరారెడ్డి , రఘురం చౌదరి , రామ నాయుడు బాస్కర్ గౌడ్ , శంకర్ నాయుడు , భాస్కర్ రెడ్డి , రాజశేఖర్ నాయుడు, రైతు సంఘం నాయకులు , రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జేఎన్టీయూఏ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..

**– విశ్వవిద్యాలయం అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దాం – ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు పిలుపు...**






**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరంలో జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అభివృద్ధికి అందరం సమష్టిగా కృషి చేద్దామని ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు కోరారు. బుధవారం విశ్వవిద్యాలయం ఆర్యభట్ట ఆడిటోరియంలో వీసీ, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ కృష్ణయ్య, ఉపకు లపతి ఆచార్య దేవన్న తదితరులు విశ్వవిద్యాలయం క్యాలెండర్, డెస్క్ టాప్ ప్లానర్స్, టెలిఫోన్ డైరెక్టరీ లను ఆవిష్కరించారు. అదేవిధంగా ఆప్కాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఫ్యాకల్టీ కష్టపడి విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ నేర్పి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఎన్ ఐ ఆర్ ఎఫ్ మంచి ర్యాంకింగ్స్ వచ్చే విధంగా అదేవిధంగా నాక్ నుంచి మంచి గ్రేడ్ వచ్చేలా ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య మాట్లాడుతూ.. అధ్యాపకులు బోధనేతర సిబ్బంది ఔట్సోర్సింగ్ సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే యూనివర్సిటీని అభివృద్ధి పథంలో నడిపించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఉపకులపతి ఓఎస్డి ఆచార్య దేవన్న అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డిఏపి డైరెక్టర్ ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, యూనివర్సిటీ డైరెక్టర్లు, ఓటిపిఆర్ఐ డైరెక్టర్ ఆచార్య జీవి సుబ్బారెడ్డి, అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, పులివెందుల కలికిరి ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, కళాశాలల హెచ్ ఓడి లు డిఏపి కోఆర్డినేటర్ అరుణ మస్తానీ, ఆప్కాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు బోధన బోధ నేతర ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**– సాంఘిక సంక్షేమ వసతి గృహాల పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ వసతి గృహాల ప్రత్యేక దృష్టి పెట్టిందని, విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. గిల్డ్ ఆఫ్ సర్వీస్ పాఠశాల పక్కన ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహంలో చేపట్టిన పనులు పూర్తైన సందర్భంగా ఆయన వాటిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. వసతి గృహంలో ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయన్నది ఆయన పరిశీలించారు. అలాగే విద్యార్థులనడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ 40సంవత్సరాల క్రితం ఈ బిల్డింగ్ కట్టారని.. ఇప్పటి వరకు ఎలాంటి దీని గురించి పట్టించుకున్న వారు ఎవరూ లేరన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. అందునా విద్యాశాఖ బాధ్యతలు నారా లోకేష్ తీసుకున్న తర్వాత ఇలాంటి పనులు జరుగుతున్నాయన్నారు. దాదాపు ఇక్కడ 22.75 లక్షలతో అనంతపురంలో పునరుద్ధరణ పనులు చేపట్టారన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం చూస్తే కోటి 15 లక్షలతో... మొత్తం జిల్లా వ్యాప్తంగా 501పాఠశాలల్లో పునరుద్దరణ పనులు చేస్తున్నట్టు వివరించారు. ఇవే కాకుండా ఇంకా బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్ వసతి గృహాల్లో కోట్ల రూపాయలతో పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. ఇక నుంచి ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో సడన్ విజిట్స్ ఉంటాయని తెలిపారు. వసతి గృహంలో ఆర్ఓ ప్లాంట్లు చెడిపోయిందని చెప్పగా.. వాటిని వెంటనే రిపైర్ చేయిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టీడీపి నాయకుడు బండి కాశీ విశ్వనాథ్, ఎస్సి సెల్ నాయకుడు మనోహర్, టీడీపి నాయకుడు సిరిసాల రాంబాబు, డిడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, డిఈ రమణారెడ్డి, ఏ ఎస్ డబ్ల్యూ ఓ దామోదర్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు వసంత, అనిత, ఏ బీసీ డబ్ల్యూ సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# 11 నుంచి సంక్రాంతి మెగా షటిల్ టోర్నీ



ధర్మవరం మేజర్ న్యూస్:సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక ఎమ్మార్సీ ఆవరణంలో ఈనెల 11 నుంచి 15వతేదీ వరకు మెగా షటిల్ టోర్నమెంట్ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు క్రిష్ణప్రసాద్, అఖిల్ క్రిష్ణ, ప్రేమాసాగర్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ టోర్నీలో పాల్గొనే వారు ఈనెల 8వతేదీ లోగా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఎంట్రీఫీజు రూ.300 చెల్లించాలన్నారు. ఈ టోర్నీలో గెలుపొందినవారికి మొదటి బహుమతి రూ.10,000, రెండవ బహుమతి రూ.5వేలు, మూడవ బహుమతి రూ.3వేలు, నాల్గవ బహుమతి రూ.1000 ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9985256682, 6515975003, 9182521800 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# నూతన చౌక ధాన్యం డిపో ప్రారంభం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం వడిగేపల్లి పంచాయతీ కేంద్రంలో రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం , చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ , హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి ఆదేశాల మేరకు బుధవారం వడిగే పల్లిలో 40ఏళ్ల తరువాత తెలుగుదేశం పార్టీ కి చెందిన వ్యక్తి కి ప్రభుత్వ చౌకదుకాణం కేటాయించడం జరిగింది. 1248030 షాపును బుధవారం ప్రారంభించారు. డీలర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి సవితమ్మకి మరియు బికె పార్థసారధికి మరియు స్థానికంగా సహకరించి న నాయకులకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నరసింహ మూర్తి, బెల్లాలచెరువు చంద్ర (రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారత సమితి స్టేట్ మెంబర్ ), ఆదినారాయణ, చంద్ర నాయక్, సాలెప్ప, నారెప్ప, గిరన్న గారి రామంజి, ఎంపిటిసి రామంజి, బోయలపల్లి రవి, పులగుర్ల పల్లి నరసింహ మూర్తి, లక్ష్మన్నా క్లస్టర్ ఇన్చార్జి మనోహర్, ఇర్షాద్, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా శెట్టిపి జయచంద్రారెడ్డి ఎంపిక



ధర్మవరం మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శిగా ధర్మవరం పట్టణానికి చెందిన శెట్టిపి జయచంద్రారెడ్డి ఎంపికయ్యారు. కాకినాడలోని పీఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన 17వ రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభలలో యూటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం తనను ఏకగ్రీవంగా ఎంపికచేసిందనిశెట్టిపి జయచంద్రారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈయన యూటీఎఫ్ కార్యకర్త స్థాయి నుండి ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శిగా, కోశాదికారిగా, గౌరవాధ్యక్షు లుగా అధ్యక్షులుగా అనంతపురం జిల్లా ప్యాప్టో చైర్మన్గనిచేసి ప్రస్తుతం సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. దీంతో ఈ ఎంపిక పట్ల ధర్మవరం యూటీఎఫ్ జోన్ నాయకులు రామకృష్ణనాయక్, ఆంజనేయులు, లక్ష్మయ్య, అమర్నానారాయణరెడ్డి, రాం ప్రసాద్, హరికృష్ణ, బిల్లే రామాంజినేయులు, హరిశంకర్, వేరివరకుమారి, లతాదేవి, నాగేంద్రమ్మ, రమీజాబి, నాగిరెడ్డి, జనార్దన్, కిశోర్, మైనుద్దీన్లు హర్షం వ్యక్తం చేస్తూ అబినందనలు తెలియజేశారు.

# ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టామహొత్సవాలు



ధర్మవరం, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీనివాసనగర్ లోని వెంకటేశ్వరస్వామి సన్నిధిలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహొత్స వాలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారికి క్షీర జలాదివాసము, హెూమాలు, ధాన్యదివాసము, గర్తపూజ, యం త్రస్థాపన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం ఆం జనేయస్వామి విగ్రహ ప్రతిష్టాకార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టుచ అర్చకులు తెలి పారు.

# బీజేపీ నూతన పట్టణాధ్యక్షుడికి పద్మశాలీయుల ఘన సన్మానం

ధర్మవరం మేజర్ న్యూస్: భారతీయ జనతాపార్టీ నూతన పట్టణఅధ్యక్షుడుగా ఎన్నికైన జింకాచంద్రశేఖర్ ను పద్మశాలీయ కులబాంధవులు బుధవారం ఘనంగా సన్మానించారు. స్థానియ మార్కెండేయ స్వామి ఆలయంలో పద్మశాలీయ సంఘంపట్టణ అధ్యక్షుడు పుత్తారుద్ర య్య, ఉపాధ్యక్షులు జింకా నాగభూషణం తదితర కులబాంధవులు సమావేశం ఏర్పాటుచేసిన అనంతరం బీజేపి పట్టణ అధ్యక్షుడు జింకా చంద్రశేఖర్ను సత్కరించారు. పద్మశాలీలు రాజకీయంగా ము ందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. జింకాచంద్రశేఖర్ మాట్లాడుతూ.. మంత్రి సత్యకుమార్ యాదవ్ నాకు బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా అవకాశం కల్పించి పద్మశా లీలకు ప్రత్యేక గుర్తింపు నిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీయ కులబాంధవులు వద్దిశివ, ఊట్లనరేంద్ర, భాస్కర్, లక్ష్మీనారాయణ, బుధవారపు శీన,జింకా శంకర్, కాకి రామకృష్ణ, కాంచురెడ్డప్ప, కాంచు వెంకటేశ్, శ్రీరాములు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**చిలుమత్తూరు, మేజర్ న్యూస్ :** భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని మండల కన్వీనర్ రంగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం చిలమత్తూరు మండలం లోని గ్రామ సచివాలయం వద్ద రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి మండల కన్వీనర్ రంగారెడ్డి మాట్లాడుతూ పట్టణాలతో పాటు గ్రామాలకు కూడా భూ వివాదాలు ఎక్కువయ్యా అన్నారు. వాటి పరిష్కారం కోసం రైతులు భూ యజమానులు అధికారుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగిన ప్రతిఫలం లేక నిరుత్సాహపడిన వారు ఇప్పటికి ఉన్నారన్నారు. అధికారులు ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని రెవెన్యూ సదస్సులో వచ్చినటువంటి అర్జీలను అధికారులు తత్వరగా పరిష్కరించాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్, టిడిపి నాయకులు దేమా కే తేపల్లి అంజనప్ప, బేకరీ గంగాధర్, నందీశప్ప, తిప్పారెడ్డి, గంగాధర్,




ముద్దన్న, ఆంజనేయులు, మరియు కొడికొండ బాలాజీ, ఆటో కలీం, టిడిపి సీనియర్ నాయకులు మరియు జనసేన మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్, జిల్లా కార్యదర్శి ఏవి.రమణ, అగ్గి శ్రీనివాసులు , కూటమి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ టీచర్స్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షులుగా సానే రవీంద్రారెడ్డి



ధర్మవరం మేజర్ న్యూస్: మున్సిపల్ టీచర్స్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షులుగా ధర్మవరంకు చెందిన సానే రవీంద్రారెడ్డి ఎంపికయ్యారు. స్థానిక కోటా స్కూల్లో బుధవారం జరిగిన ఎన్నికలలో ఎన్నికల అధికారిగా లక్ష్మీనారాయణరెడ్డి వ్యవహరించి మున్సిపల్ టీచర్స్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఏకగీగ్రం గా ఎంపికచేశారు. సొసైటి అధ్యక్షులుగా సానే రవీంద్రారెడ్డి, ఉ పాధ్యక్షు లుగా రమేశ్బాబు, సెక్రటరీగా రామకృష్ణనాయక్, డైరెక్టర్లుగా అమానుల్లా. రాంప్రసాద్, అంజినాయక్, సాయిగణేశ్లను ఎంపిక చేసి దృవీకరణ పత్రాలను ఎన్నికల అధికారి అందజేశారు. ఈ సందర్భం గా సొసైటీ అధ్యక్షులుగా సానే రవీం ద్రారెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ టీచర్స్ సొసైటి పురోభివృద్ధికి కృషిచేస్తానన్నారు.

# టిడిపి కార్యకర్తల సభ్యత్వం విరాళాలు



రామగిరి మేజర్ న్యూస్: రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, పేరూరు గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు, పేరూరు ప్రాజెక్ట్ సాగు నీటి సంఘం అధ్యక్షు లు కురుబ లక్ష్మీనారాయణ రెడ్డి (అప్పిరెడ్డి) , తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సభ్యత్వంకోసం ఒకలక్ష రూపాయల విరాళాన్ని బుధవారం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్, మండలం నాయకుల సమక్షంలో, వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, మండల కన్వీనర్ సుధాకర్, మం డల ఉపాధ్యక్షుడు ఆంజనేయులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని పట్టణంలో ఈ నెల 15వ తేదీన మంత్రి సవితమ్మ, జన్మదినం పురస్కరించుకొని పెనుకొం డ పట్టణంలోని శ్రీ వాసవి ధర్మశాల కళ్యాణమండపం నందు కిమ్స్ సవేరా హాస్పిటల్ వారి సౌజన్యంతో ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత విద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని, బుధవారం ఎన్డిఏ కూటమి నాయకులు పేర్కొన్నారు ఆర్గనైజర్ లు రంగేపల్లి రమణ, శ్రీరాములు, శరణ్య ఈ ఉచిత మెడికల్ క్యాంప్ కార్యక్రమంలో ఎన్డీఏ కూటిమి నాయకులు, పట్టణ ప్రజలు, మీడియా సోదరులు అందరూ భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొనే విధంగా తెలియజే యాలని కోరడమైనది. అనంతరం మెడికల్ క్యాంప్ కు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు



రమణమ్మ, చంద్రకాంతమ్మ, శ్రీదేవి, మంజుల, కురబ నంజుండ, బోయ నంజుండ, పులుగూర శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, చెంద్రాయుడు, సోము ,జిలాన్, మాధవరెడ్డి ఫైజాన్, సాయి రమేష్ గోపాల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృత్తి విద్యా కోర్సులు బాలికలకు బంగారు భవిష్యత్తు

**– హెడ్మాస్టర్ సుమన**




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : వృత్తి విద్యా కోర్సులు బాలికల భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతూ వారి భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ సుమన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెడ్పి గర్ల్స్ హై స్కూల్ (గడ్డం వెంకటమ్మ ఎతిరాజులు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల) తొమ్మిదవ, పదవ తరగతిలోని బాలికలను 104 మందిని ఎంపిక చేసుకొని వారి కోరిక మేరకే వృత్తివిద్యా కోర్సులను నేర్పడం జరుగుతుందని తెలిపారు. ఫ్యాషన్ డిజైన్ బ్యూటీ వెల్నెస్ అనే కోర్సులను గత ఆరు సంవత్సరాలుగా నేర్పడం జరుగుతోందని తెలిపారు. చదువు పూర్తి అయిన తర్వాత ఈ కోర్సు వారి జీవితానికి ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు నాలుగు క్యాంపుల ద్వారా విద్యార్థులకు ప్రయోగాత్మకంగా అవగాహన సదస్సును పట్టణంలోని పలు ఇండస్ట్రీలలో స్వయంగా చూపించడం జరిగిందన్నారు. ఒకేషనల్ టీచర్లుగా కళ్యాణి, అనూష విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపడం విద్యార్థులకు వరంగా మారిందని తెలిపారు. ఇండస్ట్రియల్ లో వివిధ యంత్ర కుట్టు మిషన్లపై చేసే పద్ధతిని కూడా బాలికలకు ప్రయోగాత్మకంగా చూపించడం జరిగిందని తెలిపారు. వృత్తి విద్యా కోర్సులో అభివృద్ధిని సాధిస్తుందని వారు తెలిపారు.

# ఇరుముడి కార్యక్రమానికి హాజరైన వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికా వేణు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో పలు శ్రీ అయ్యప్ప స్వామి పలు ఆలయాలలో మాల ధరించిన స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి దీపికా వేణు, ఈ సందర్భంగా పలువురు అయ్యప్ప మాల ధరించిన స్వాముల ఇరుముడి కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీపికమ్మ మాట్లాడుతూ 40 రోజులపాటు ఎంతో భక్తిశ్రద్ధలతో దీక్షను ప్రారంభించి వారి భక్తిని చాటుకొని దీక్షను పూర్తి చేసి శబరిమలకు శ్రీ అయ్యప్ప స్వామి దర్శనం భాగ్యం కోసం బయలుదేరిన స్వాములకు వారి కుటుంబాలకు శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ జన్మదిన వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ జన్మదినం పురస్కరించుకొని పట్టణంలో నంది సర్కిల్ కల్లూరు సుబ్బారావు పార్క్ ఎదురుగా వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శానిటరీ మున్సిపల్ వర్కర్స్ మధ్య కేక్ కటింగ్ నిర్వహించి పూల బొకేలు, దుశ్శాలవతో ఘనంగా సత్కరించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు శ్రేయోభిలాషులు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : క్రమశిక్షణ పట్టుదలతో పదవ తరగతిలో మంచి మార్కుల శాతం సాధించాలని హిందూపురం ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక కస్తూరబా గాంధీ పాఠశాల నందు ఉర్దూ విద్యార్థులకు ఉర్దూ మాధ్యమంలో పదవ తరగతి స్టడీ మెటీరియల్స్ ఎంఈఓ గంగప్ప, టిడిపి పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మాధవి, ఉర్దూ అసోసియేషన్ ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు, పలువురు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచితంగా నిత్యవసర సరుకులు పంపిణీ



హిందూపురం మేజర్ న్యూస్:– ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు అయినటువంటి స్టీఫెన్ విలియమ్స్ హాకింగ్ జన్మదిన సందర్భంగా బుధవారం రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో, "స్టీఫెన్ హాకింగ్ డిజేబుల్ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్" సంస్థ కలసి హిందూపురంలోని దివ్యాంగులకు ఉచితంగా నిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హిందూపురం మున్సిపల్ చైర్మన్ వై.బలరామిరెడ్డి , ఎం ఈ ఓ గంగప్ప, హిందూపురం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగరాజు రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ గౌడ్, సెక్రెటరీ ఎం శ్రీనివాసులు ,మాజీ ప్రెసిడెంట్ గిరిధర్ అదే విధంగా ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ విద్య , సెక్రటరీ అశ్వర్థలక్ష్మి, సీనియర్ మెంబర్ తులజా భాయ్ , డిజేబుల్ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ జనరల్ సెక్రెటరీ ఏ రామచంద్ర పలువురు పుర ప్రముఖులు వారు మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



తలుపుల, మేజర్ న్యూస్: యుటిఎఫ్ ఉపాధ్యా య సంఘం రూపొం దించిన పదవ తరగతి మోడల్ పేపర్స్ ను మం డలంలోని కాశిలోపల్లి గ్రామానికి చెందిన నారాయ ణస్వామి బుధవారం ప్రభుత్వ బాలల ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాల, ఉబ్బరవాండ్లపల్లి కుర్లి గుండువారిపల్లి, ఓబు లరెడ్డిపల్లి, పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మోడల్ పేపర్స్ ను అందజేశారు. మండలంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలన్న ఉద్దేశంతో మోడల్ పేపర్స్ ను అందజే యడం జరిగిందని ప్రతి విద్యార్థి అత్యుత్త మార్కుల సాధించా లని దాత కోరారు. ఈ కార్యక్రమంలో యు టిఎఫ్ జిల్లా కోశాధి కారి శ్రీనివా సులు, ఎంఈఓ వెంకట్రా ముడు, ప్రధానోపా ధ్యాయులు శంకర, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున, నాయకులు బ్రహ్మేంద్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సేవ సదస్సు



చెన్నై కొత్తపల్లి, మేజర్ న్యూస్ : పోలేపల్లి గ్రామంలోమహిళా శక్తి సొసైటీ అధ్యక్షురాలు సున్నమ్మ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవ సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది,పాలకవర్గం సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాల పాత్ర గురించి కుటుంబం లో ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నాము అనే విషయాలపై ఒక నాటిక ప్రదర్శించడం జరిగింది. అలాగే సొసైటీ కార్యనిర్వహణాధికారి బి. కాంచన సమాజంలో మహిళల యొక్క పాత్ర గురించి క్లుప్తంగా వివరించి తెలపడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టింబక్టు నుండి గౌరి హాజరు కావడం జరిగింది.

# కిషోరి వికాసం బాల బాలికలకు బంగారు భవిష్యత్తు

తాడిమర్రి ,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో బుధవారం నాడు ఎంపీడీవో కార్యాలయములో అంగన్ వాడి సిబ్బందికి సచివాలయ ఉద్యోగులకు ఆరోగ్య సిబ్బందికి కిషోరి వికాసం తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం సిడి పిఓ సరస్వతి, ఏసి డిపిఓ సునంద , ఎంపీడీవో వెంకట రంగారావు, ఎంఈఓ కృష్ణమోహన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ కిషోరి వికాసం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం వివరించారు ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి కిషోరి వికాసం మంచి అవకాశం అని తెలియజేశారు కిషోరి వికాసం కమి టీల ద్వారా పూర్తి అవగాహన తీసుకుని వచ్చి మంచి ఫలితాలు సాధిద్దామని వారు తెలిపారు. కిషోరి వికాసం కార్యక్రమం అమలులో బాలికలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని బాలికల విద్యా ఆరోగ్యం భద్రత ఆర్థిక స్వావలంబన మెరుగు పడుతుంది అని వివరించారు. రక్తహీనతను



నివారించడం బాలవివాహాలను అడ్డుకోవడం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కేజీబీవీ స్టాఫ్ మండల స్థాయి అధికారులు ఏఎన్ఎంలు, సచివాలయ ఉద్యోగులు, మహిళా పోలీసు, అంగన్వాడి వర్కర్లు దేవమని, లలితమ్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పులకుర్తి ఉన్నత పాఠశాలలో తాగు నీటి సమస్య తీర్చిన ప్రభుత్వ విప్



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలం లో ని పులకుర్తి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో త్రాగునీటి సమస్య ఏర్పడటంతో ఆ సమస్యను రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అయినటువంటి కాలవ శ్రీనివాసులు మరియు మండల కన్వీనర్ యు.హనుమంత రెడ్డి దృష్టికి,గ్రామ సర్పంచ్ కురుబ దొనప్ప,గ్రామ పెద్దలు, నాయకులు తీసుకెళ్లడం జరిగినది. ఎమ్మెల్యే వెంటనే స్పందించి విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి బోర్ వెల్ ను ఏర్పాటు చేయించి, బుధవారం రోజు ఉన్నత పాఠశాలలో బోర్ వేయించడం తో,సమృద్ధిగా నీరు రావడం తో,గ్రామస్తులు, విద్యార్థులు, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురుబ దోనప్ప, గులెప్ప,కాలువ రామంజిని రెడ్డి,మంజునాథ్ , కు రుబ బసప్ప, కురుబ గాధిలింగ, ప్రకాష్,నరసింహులు, రమేష్, తిప్ప య్య, రాముడు, నాగరాజు, సుధాకర్, బసవరాజు, బుగుటే బసవరాజు, ఆదెప్ప, కృష్ణ, భీముడు, టీడీపీ యూత్ లీడర్స్,ఎస్. ఏమ్. సి.చైర్మన్, టిడిపి.నాయకులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతిని విజయవంతం చేయండి

హిందూపురం మేజర్ న్యూస్:స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఈనెల 11న జరుగుతున్న విషయం తెలిసిందే, వడ్డే ఓబన్న జయంతిని వడ్డెర కులస్తులందరూ కలిసికట్టుగా నిర్వహించి విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజనప్ప పిలుపునిచ్చారు. బుధవారం అంజన్నప్ప కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు సన్నహాలు చేస్తోందని, దీనికోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ , హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ , బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడానికి విశేష కృషి చేస్తున్నారని వారికి వడ్డెర కులస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలోనే వడ్డెరలకు వంద శాతం న్యాయం జరుగుతుందని అంజనప్ప ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ శ్రీనివాసులు,పరిగి హనుమయ్య, దుర్గ నవీన్, గుట్టూరు యల్లప్ప, రాజు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని బొంతల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 23 మంది విద్యార్థులకు బుధవారం యుటిఎఫ్ నాయ కులు, ఉపాధ్యాయులు వెంకటరమణ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి టీచర్ గణేష్ మాట్లాడుతూ నిష్ణాతులైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించబడిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ యుటిఎఫ్ ఆధ్వర్యం లో ప్రతి సంవత్సరం ప్రచురించి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్నాదన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరో హించి తల్లిదం డ్రులకు, సమాజానికి మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. 10వ తరగతి మోడల్ పేపర్లు ఉచితంగా అందజేసిన ఉపాధ్యాయుడు సంకు వెంకటరమణకు విద్యార్థులు ఉపా ధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ నాయకులు శివశంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం వాసవి క్లబ్ నూతన కమిటీ ఎంపిక




హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణ వాసవి క్లబ్ సభ్యులు బుధవారం నూతన కమిటీ ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా 2025 వ సంవత్సరానికి నూతన అధ్యక్షులు గా ఏం.రాజేంద్ర గుప్తా, కార్యదర్శులుగా దాసా విష్ణు, హెచ్.ఆర్. కిరణ్ గా సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు దాసా సందేష్, అంతర్జాతీయ డైరెక్టర్ కట్టా అమర్, క్లబ్ మాజీ అధ్యక్షులు రఘునందన్ గుప్త, టీ.జి .సుబ్రమణ్యం, దాసా గంగాధర్, కె ఎన్ సూర్యనారాయణ , 2024 అధ్యక్షులు ఏం రామ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రూ.1, 01,116 విరాళం



గాండ్లపెంట, మేజర్ న్యూస్ : మండలంలోని చిన్న మిట్ట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ పనులను నల్లచెరువు మండలం అల్లుగుండు గ్రామానికి చెందిన కీర్తిశేషులు తలమర్ల ఉత్తన్న గౌడ్ సతీమణి తలమర్ల శివమ్మ రూ.1,01,116 విరాళాన్ని బుధవారం కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. దాతకు నివాసానికి ఇండ్లు కానీ, ఆస్తులు కానీ ఎలాంటి ఆదాయ వనరులు కానీ లేవు. రూపాయి రూపాయినీ పోగుచేసి ఆలయ నిర్మాణానికి తన వంతు భాగ్యస్వామ్యం ఉండాలని తన ఉదార స్వభావం తో ఇంత మొత్తాన్ని ఇచ్చిన మానవతా మూర్తికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు దేవదేవుడు శ్రీ అయ్యప్ప స్వామి ప్రసాదించాలని ఆమె ఆరోగ్యవంతంగా ఉండాలని కోరు కుంటూ చిన్నమిట్ట శ్రీ ధర్మశాస్త్ర ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు, ధన్య వాదాలు తెలియ జేసారు.

# వ్యవ"సాయం" అందక అప్పుల ఊబిలో రైతులు..

## - కేంద్ర కరువు బృందం ఎదుట రైతన్నల ఆవేదన



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలంలో 80శాతం పైగా రైతులు వర్షాధా రంగా పంట సాగు చేసుకుం టూ జీవనం సాగిస్తున్నారని, ప్రతి ఏటా సంభవించే అతి వృష్టి అనావృష్టిల కారణంగా పంట కోల్పోవడం వలన తీవ్రంగా నష్టపోతున్నా రని, నానాటికి సాగు వ్యయం పెరగడం, దిగుబడి తగ్గడం, గిట్టుబాటు ధర లభిం చకపోవడం, రైతులకు ప్రత్యామ్నాయ సాయం అందక రైతాంగం ఏటికేడు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని, గ్రాసం లభించక గచ్చంతం లేని స్థితిలో పశువులను విక్రయించుకుంటున్నారని, జీవనోపాధి కోసం పట్టణాలకు వలస పోతున్నారని, రైతాంగానికి శాశ్వత సాయం అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని బుధవారం మండల పరిధిలోని జొన్నల కొత్తపల్లిలో కరువు పరిస్థితిని సమీక్షిం చడానికి వచ్చిన కేంద్ర కరువు బృందం ఎదుట రైతులు, ప్రజా ప్రతినిధులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గత ఖరీఫ్ సీజన్లో ఏర్పడ్డ అతివృష్టి, అనావృష్టి కారణంగా పంట నష్టపోయిన రైతాం గాన్ని ఆదుకొనడానికి రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రకటించిన కరువు మండలాల లో ధర్మవరం నియోజక వర్గ పరిధిలో ముదిగుబ్బ, తాడిమర్రి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. జిల్లాలోని కరువు పరిస్థితులను గుర్తించి సమీక్షించడానికి బుధవారం మండల పరిధిలోని జొన్నలకొత్తపల్లికి కేంద్ర కమిటీ కరువు బృంద ప్రతినిధులు డాక్టర్ కి పొన్ను స్వామి, డాక్టర్ జయంతి కణువు, జియా ఆధ్వర్యంలో ని బృందం జె.కే. పల్లిలో గత ఖరీఫ్ లో కంది వేరుశనగ సాగుచేసి పంట నష్టపోయిన రైతులను పొలాలను పరిశీలించి వారి నుండి పంట సాగు వ్యయం దిగుబడి, సాగుచేసిన పంట రకాలను, నష్టం గురించి సంబంధిత రైతుల నుండి వివరాలు సేకరించారు. అనంతరం పంట నష్టపోయిన పొలాలను పరిశీలించారు. స్థానిక పొలాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సభలో పలువురు రైతులు ప్రజాప్రతినిధులు స్థానిక రైతాంగం మాట్లాడుతూ అత్యల్ప వర్షపాతం నమోదయ్యే జిల్లాలలో ఉమ్మడి అనంతపురం జిల్లా రెండో స్థానంలో ఉందన్నారు. మండలంలో వర్షాధారంగా వేరు శనగ, కంది పంటలు ఖరీఫ్లో సుమారు 60 వేల ఎకరాలలో సాగు చేస్తున్నారని, వ్యవ సాయ బావుల క్రింద టమోటా వంటి వాణిజ్య పంటలు సాగు అవుతున్నాయన్నారు. గత ఖరీఫ్ సీజన్లో జూన్ మాసం లో వేరుశనగ కంది పంటలు, సాగు చేయడం జరిగిందని, సుమారు రెండు నెలల పాటు వర్షాలు కురవక పోవడంతో వేరుశెనగ పంట దెబ్బతినిందన్నారు. ఆగస్టు అనంతరం ఏర్పడ్డ తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాల వలన కంది పంట చేతికి అందకుండా పోయిందన్నారు. ప్రస్తుతం 10శాతం దిగుబడి సైతం రావడం లేదన్నారు. మండలంలో నీటి రిజర్వా యర్లు ఉన్న ప్రయో జనం లేదని ఆయ కట్టు స్థిరీకరించక పోవడంతో ఆయకట్ట రైతులు నష్టపోతున్నారన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద కొన్ని రోజులు మాత్రమే పనులు లభించడం జరుగుతోందని, ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు లేకపోవడంతో గ్రామీణులు పట్టణాలకు వలస పోతున్నారని వారు తెలిపారు. రైతులు తమకు తెలిపిన వివరాలు, రైతుల నుండి వచ్చిన వినుతులను తమ ఉన్నతాధికారుల దృష్టి తీసుకుని వెళ్తామని కేంద్ర కరువు బృందం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, ఎంపీపీ ఆదినారా యణ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, తెలుగుదేశం పార్టీ రైతు విభాగ కార్యదర్శి రమేష్ బాబు, బిజెపి నాయకులు సోమల ప్రకాష్, గోపాల్ రెడ్డి, అశ్వత్థ రెడ్డి, నాగిరెడ్డి, తుమ్మల సూరి, సర్పంచు లక్ష్మీదేవి, ఎంపీటీసీ తనుషా, గోపాల్ రెడ్డి, నారాయణ స్వామి, కూటమి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో కోడిపందేలు, పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవు

## - జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలో ఎక్కడైనా కోడిపందేలు, పేకాట ఆడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నా రు. సంక్రాంతి పండుగ రోజులలో సాంప్రదాయ క్రీడలు పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కోడిపందేలు, పేకాట నిర్వహుకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూద క్రీడలు కాకుండా సాంప్రదాయ ఆటలు ఆడుకోవాలని ఎస్పీ గారు సూచించారు. కోడీ పందేలు, పేకాట, గుండాట, హెడ్ %డ% టైల్ ... ఇలా ఏ జూద వ్యసనమైనా ప్రజల జీవితాలను నాశనం చేస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమన్నారు. కోడి పందేల జూదరులు, కోడి కత్తులు తయారీదారులు ...పేకాట, నిర్వహకులపై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. వారిపై గట్టి నిఘా ఉంచామన్నారు. కోడి పందేలు, జూదాల వల్ల ప్రజలు సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశ పడి పందేలు కాసి డబ్బును నష్టపోతున్నారన్నారు. దీనివలన వారి కుటుంబాలలో పండగ పూట కుటుంబం ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా జిల్లాలో కోడి పందేలు నిర్వహించినా... పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై... కేసుల్లో ఇరుక్కుపోయి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. యువత ఇటువంటి కేసులలో ఉంటే వారి యొక్క భవిష్యత్తు అంధకారమవుతుందని.. .ఇతర దేశాలలో ఉద్యోగాల కొరకు వెళ్లే వారికి మరియు ప్రభుత్వ ఉద్యోగాలు పొందే సమయములో, పాస్ పోర్ట్ పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగా మారి యువత యొక్క జీవితాలు అధోగతి పాలవుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా కోడిపందేలు ఆడినా, జూదం ఆడినా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి లేదా డయల్ 100/112 కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

# ఈవోఆర్డిపై ఎమ్మెల్యే ఆగ్రహం

## - సూర్య దినపత్రికలో వచ్చిన కథనంపై ఆరా

## -అవినీతికి పాల్పడితే సహించేది లేదని హెచ్చరిక

## - జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని స్పష్టం

**అనంతపురం మేజర్ న్యూస్ :** పుట్లూరు మండల ఈవోఆర్డి గా వ్యవహరిస్తున్న జిలాన్ భాష తీరుపై సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తన నియోజకవర్గ పరిధిలో అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ అంశానికి సంబంధించి సంబంధిత ఉన్నతాధికారులతో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ అంశాన్ని సులువుగా వదలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానన్నారు. గతంలో పనిచేసిన చోట కూడా అనేక అవినీతి ఆరోపణలు ఎదురైనా నేపథ్యంలో వాటికి పరిశీలిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆయన చేసిన అవినీతిలో ప్రధానంగా పుట్లూరు మండలంలోని శనగల గూడూరు పొలం పరిధిలో సర్వే నంబర్ 47 48 49 లో గాండ్లపాడు పంచాయతీ పరిధిలో ఉన్న 70 సెంట్లు పొలం లో గోడౌన్ ను నిర్మించేందుకు అనుమతి కోరారు. అహుడా పరిధిలో లేకపోయినప్పటికీ సరైన విధానాలు లేక దానికి అనుమతిని సంబంధిత కార్యదర్శి తో కాక మరో కార్యదర్శి తో అనుమతిని అందించారు. దీనిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనితోపాటుగా తన మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులలో ఐదు నుంచి 6% తనకు అందించాలని హుకుం జారీ చేశాడు. దీనికి తోడు సూర్య దినపత్రికలో బుధవారం ప్రచురితమైన కథనంతో అక్కడి స్థానిక విలేకరులపై చిందులు తొక్కగా వారు ఒక్కసారిగా అతనిపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేయడంతో తోక ముడిచాడు. ఇతను ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా వారి ద్వారా అక్రమ ఆర్జనును చేయాలని చూస్తున్నాడంటూ తీవ్ర ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అతను గతంలో వ్యవహరించిన పలు మండల పరిధిలో జరిగిన అవినీతి ఆరోపణలపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


సూర్య
08 Jan 2025 - Page 1
వసూల్ రాజా
మాకొద్దు.. బాబోయ్!!

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



# డైట్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

## - పల్లె తనం ఉట్టిపడేలా చాత్రోపాధ్యాయులు

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ వృత్తి శిక్షణ పొందు తున్న యువతీ యువకులు మూడు రోజుల ముందే సంక్రాంతి పండుగ వచ్చిందా అన్నట్టు అచ్చ తెలుగు సాంప్రదాయాన్ని ప్రతిబింబించేలా ఆటపాటలతో సందడి చేశారు శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం డైట్ కళాశాలలో ఉపాధ్యాయ వృత్తి శిక్షణ పొందుతున్న యువతీ యువకులు పల్లె పండుగ సంక్రాంతి సంబరాలు అంటే ఇలా ఉండాలనేలా సందడి చేసి చూపరులను మంత్రముగ్ధులను చేశారు. అచ్చ తెలుగు పల్లె పడుచుల్లా యువతులు ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి ఆడి పాడితే మేమేం తక్కువ కాదు అన్నట్లు యువకులు పంచెకట్టుతో సంక్రాంతి వచ్చిందె తుమ్మెద సరదాలు తెచ్చిందె తుమ్మెద.. కొత్త ధాన్యాలతో కోడిపందేలతో ఊరే ఉప్పొంగుతుంటే అంటూ అదరగొట్టేశారు. కోలాటాలు ఆడి భోగి మంటలు వేసి సంక్రాంతి పండుగను మూడు రోజులు ముందే తీసుకొచ్చేశారు.కన్నులపండుగ గా సాగిన ఈ కార్యక్రమం చూపరులను మంత్రముగ్ధులను చేసింది. నిత్యం బిజీ బిజీగా చెప్పే పాఠాలను శ్రద్ధగా వినే విద్యార్థులు ఇలా ట్రెడిషనల్ లుక్ లో ఆడిపాడుతుంటే వారికి పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు ఉబ్బితబ్బిబ్బైపోయారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగింటి పండుగ సంక్రాంతి గొప్పతనం భవిష్యత్తు తరాలు గుర్తుంచుకునేలా ప్రతి యేట ఇలా పం డుగకు మూడు రోజులు ముందుగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పాతతరం మనకు అందించిన పండుగ విశిష్టత లో గొప్పతనమైన హరిదాసు కీర్తనలు, గొబ్బెమ్మలు, ధాన్యపురా సులు, తెలుగింటి పంచకట్టు సాంప్రదాయాలను మా విద్యార్థు లు కళ్ళకు కట్టినట్లు చూపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అధ్యాపకులు ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.



# మన్నీలలో పర్యటించిన ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం

- ఖరీఫ్ 2024 కరువు పరిస్థితిపై సమగ్ర వివరాలను ఆరా
- కరువు, పంట నష్టం పరిస్థితులను పరిపూర్ణంగా వివరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురము మేజర్ న్యూస్: జిల్లాలో ఖరీఫ్ - 2024 కరువు పరిస్థితులకు సంబంధించి మొత్తం రూ.112.05 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించాలని జిల్లా కలెక్టర్డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. అనంతపురం మండలం మన్నీల గ్రామంలో బుధవారం ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం సభ్యులు అండర్ సెక్రెటరీ (ఐ.ఎఫ్.డి), రూరల్ డెవలప్మెంట్ జయంతి కనోజియా, హైదరాబాద్ .ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ డా.కె.పొన్నుసామితో కూడిన బృందం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , తదితరులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఇందులో ముందుగా మన్నీల గ్రామానికి చేరుకున్న కేంద్ర కరువు బృందానికి జిల్లా కలెక్టర్ స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో ఖరీఫ్ - 2024 కరువు పరిస్థితులపై ఏర్పాటుచేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను బృందం పరిశీలించింది. కరువు పరిస్థితిపై సమగ్ర వివరాలను ఆరా తీయగా, వారికి జిల్లాలో నెలకొన్న కరువు, పంట నష్టం పరిస్థితులను పరిపూర్ణంగా జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు కూడా వారి శాఖల పరిధిలో జరిగిన పంట నష్టం మరియు ఇతర నష్టాల వివరాలు బృందానికి వివరించారు. అనంతరం మన్నీల గ్రామానికి చెందిన రైతు వన్నప్ప పొలంలో పాడైపోయిన ఆముదం పంటను కేంద్ర కరువు బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా రైతుతో బృందం సభ్యులు మాట్లాడుతూ ఎన్నిఎకరాల్లో పంట సాగు చేశారు, ఎంత నష్టం జరిగింది, పొలం పక్కన రైతులు ఏ పంటలు సాగు చేశారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతు వన్నప్ప మాట్లాడుతూ, తాను 4.36 ఎకరాలలో ఆముదం పంట సాగు చేశానని, ఎకరానికి 10 నుంచి 12 వేల రూపాయలు ఖర్చు అయిందని, అంతకుముందు వచ్చిన వర్షం వల్ల జూన్ లో పంట సాగు చేయగా, అనంతరం వర్షాభావంతో పంట పాడైపోయిందని, 500 అడుగుల లోతుకు ఇక్కడ బోరు వేసుకున్నా నీరు పడలేదని, ప్రభుత్వ సాయం కొరకు విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పంట నష్టం సంబంధించిన వివరాలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు. అనంతరం రైతులతో కేంద్ర బృందం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పశుసంవర్ధక, గ్రామీణ, పట్టణ నీటి సరఫరా, డ్వామా శాఖల అధికారులు వారి శాఖల పరిధిలో జరిగిన పంట నష్టాలు, ఇతర నష్టాల వివరాలు గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ - 2024 కరువు పరిస్థితులను వివరించారు. జిల్లాలో వ్యవసాయ, పశు సంవర్ధక, పట్టణ, గ్రామీణ నీటి సరఫరా, డ్వామా శాఖల పరిధిలో మొత్తం 112.05 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. అందులో వ్యవసాయ శాఖ కింద 10.93 కోట్ల రూపాయలు, పశుసంవర్ధక శాఖ కింద 12.15 కోట్ల రూపాయలు, గ్రామీణ నీటి సరఫరా కింద 6.73 కోట్ల రూపాయలు, పట్టణ నీటి సరఫరా కింద 3.35 కోట్ల రూపాయలు, డ్వామా పరిధిలో 78.89 కోట్ల రూపాయలు వెరసి మొత్తం 112.05 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని జిల్లాకు అందించాలన్నారు. కేంద్ర కరువు బృందానికి జిల్లాలోని క్షేత్రస్థాయిలో జరిగిన పంట నష్టాలు, ఇతర నష్టాల వివరాలను పూర్తిస్థాయిలో ఆయా శాఖల అధికారులు వివరించారని తెలిపారు. అంతేకాకుండా రైతులతో కూడా ముఖాముఖిగా మాట్లాడి వాస్తవ పరిస్థితులను కేంద్ర కరువు బృందం తెలుసుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కరువు పరిస్థితులు ఎదురైనప్పుడు జిల్లాకు ఉపాధి హామీ పథకం కింద పని రోజులు పెంచేలా తమ నివేదికలో పొందుపరుస్తామని, గ్రామీణ, పట్టణ నీటి సరఫరాలకు సంబంధించి చెల్లించాల్సిన మొత్తాలను, నీటి సంరక్షణ పనులకు అధిక నిధులు కేటాయించేలా తమ నివేదికలో పొందుపరుస్తామని కేంద్ర బృందం తెలియజేసిందని తెలిపారు. తద్వారా జిల్లాకు మరింత మేలు కలుగుతుందని తాను ఆశిస్తున్నానని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో కందుకూరు గ్రామానికి చెందిన రైతు మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో వరుసగా కరువు వచ్చిందని, ప్రతి సంవత్సరం పంటలను నష్టపోతున్నామని, మార్కెట్ సౌకర్యం, మద్దతు ధర పంటలకు కల్పించాలని కోరారు. డ్రిప్పు, స్ప్రింక్లర్లను 90 శాతం సబ్సిడీతో రైతులకు అందించాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలవల ద్వారా సాగునీరు అందజేయాలని, టమోటా ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని, ఉద్యాన పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, శాశ్వతంగా కరువు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాకు 10 వేల కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. పంట రుణాలు మాఫీ చేయాలన్నారు. జిల్లాలో రైతులకు రూ.5300 కోట్లు అప్పులు ఉన్నాయని వాటిని మాఫీ చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అందించే పిఎం కిసాన్ పథకం కింద పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలన్నారు. ప్రత్యేక ప్యాకేజీ అందించి జిల్లా రైతులను ఆదుకునేందుకు కృషి చేయాలని కోరారు. ఇతర రైతులు మాట్లాడుతూ, వ్యవసాయానికి ఉపాధి పనులు అనుసంధానం చేయించాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర కరువు బృందం సభ్యులు రైతుల నుంచి పలు విజ్ఞాపన పత్రాలను స్వీకరించారు. అనంతరం రాప్తాడు మండలంలోని రాప్తాడు గ్రామంలో క్షేత్రస్థాయిలో కరువు పరిస్థితులను తెలుసుకునేందుకు కేంద్ర బృందం తరలి వెళ్ళింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆర్డీవో కేశవనాయుడు, గ్రామ సర్పంచ్ త్రిలోక్ నాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, సిపిఓ అశోక్ కుమార్, ఉద్యాన శాఖ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి,ఏడీఏ రవికుమార్, ఏవో శశికళ,అనంత రూరల్ తహశీల్దార్ మోహన్ కుమార్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## కోనంపల్లి గ్రామంలో ముగిసిన శ్రీ పెద్దమ్మ తల్లి జాతర

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోనంపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి జాతర బుధవారం ఘనంగా నిర్వహిం చారు. కోనంపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ పెద్దమ్మతల్లి జాతర మహోత్సవంలో భాగంగా మంగళవారం రాత్రి 11:30 కు పోతు బలిప్రధానము నిర్వహిం చారు. అనంతరం మహా పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలు, భక్తులు బుధవారం తెల్లవారుజామున పెద్దమ్మ దేవతకు పొట్టేలను బలి ఇచ్చి మొక్కలు తెచ్చుకున్నారు. జాతరకు వచ్చిన భక్తులతో గ్రామం కిటికీట లాడింది. ఈ జాతరలో ఇతర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమ బాట చేపడతాం

### ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జమాలయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా రైతుల సమస్యలపై ఢిల్లీలో పోరాడుతున్న పంజాబ్, హర్యానా రైతులు పెట్టిన డిమాండ్ ను చట్టబద్ధం చేయాలని లేని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జామలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున హెచ్చరించారు. ఢిల్లీలో జరుగుతున్న రైతాంగ ఉద్యమానికి మద్దతుగా బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఏపీ రైతు సంఘం, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంబులయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున,ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమయ్య, జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా రైతుల రుణమాఫీ చేసే ఆదుకోవాలని, కేరళ తరహా పద్ధతిలో పునర్ సవరణ చట్టం తీసుకొని ఆదుకోవాలన్నారు. రైతుల ఎన్నో సంవత్సరాలు ఎదుర్కొంటున్నటువంటి సమస్య పరిష్కారానికి సుప్రీంకోర్టు తో పాటు జాయింట్ పార్లమెంట్ చెప్పడం జరిగిందన్నారు. దీనిని అమలు చేసే విధంగా రైతాంగాన్ని ఆదుకోవడానికి జిల్లిలో జరుగుతున్నటువంటి రైతు ఉద్యమాన్ని పూర్తిగా సంఘీభావం తెలుపుతున్నామన్నారు. రైతులకు మోడీ క్షమాపణ చెప్పి లిఖిత పూర్వకంగా రైతు సంఘం నాయకులకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పంజాబ్ హర్యానా రాష్ట్రాల నుంచి రైతు సంఘాల నాయకులు ఆందోళన చేపడుతున్నారన్నారు. స్వామినాథన్ ఇచ్చిన సిఫార్సు రైతులకు జి ప్లస్ టు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రైతుల అప్పులు మాఫీ చేస్తామని, విద్యుత్ సంస్థలను ఆపేస్తామని చెప్పి జాతికి క్షమాపణ చెప్పడం జరిగిందన్నారు. దొడ్డి దారిన కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం పట్ల తిరిగి రైతు సంఘం నాయకులు భగత్ సింగ్ దల్ వాలా, ఆమరణ దీక్షలు చేపడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆపడానికి ప్రయత్నం చేయలేదన్నారు ఈ విషయంపై సుప్రీంకోర్టు చెప్పినా కూడా నరేంద్ర మోడీకి లెక్క లేదన్నారు. రైతులకు గుర్తుకొస్తారు అని ఎన్నికల అయిన తర్వాత కార్పొరేటర్లు కు వ్యవసాయ రంగమంతా కూడా కార్పొరేట్ల కు అప్పజెప్పడానికి ప్రయత్నిస్తున్నారు అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రైతుల సమస్యల పట్ల పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. లేని పక్షాన రాబోవు కాలంలో కన్యాకుమారి టూ కాశ్మీర్ వరకు దేశవ్యాప్తంగా రైతుల సమస్యలు పరిష్కరించే వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి. చెన్నప్ప యాదవ్, కాలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శిలు నీ లపాల రామకృష్ణ, వీ.టి రామాంజనేయులు, రైతు సంఘం నాయకులు పి వన్నారెడ్డి, వి. వెంకట్రాముడు, రైతు మహిళా నాయకురాలు లలితమ్మ, సింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామి, రాము, గోపాల్,రామాంజనేయులు, ఏఐ వైఎఫ్ జిల్లా కార్యదర్శి కుళాయి స్వామి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి కృష్ణుడు, నగర అధ్యక్షులు జి చిరంజీవి, వెంకటేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఆహారం - ఆరోగ్యం పై అవగాహన పెంచుకోవాలి : డా. అనూష

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థిని ఎదుగుతున్న దశలో బాలికలు తమలో శారీరకంగా వస్తున్న మార్పులు, తాము ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలపై ఆందోళన చెందకుండా అవగాహన పెంచుకుని పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి అనూష పేర్కొన్నారు. బుధవారం సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుందుర్పి కేజీబీవీలోని విద్యార్థినులకు "ఆరోగ్యం-ఆహారం" పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ అనూష మాట్లాడుతూ సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల నేడు చాలామంది విద్యార్థినులు రక్తహీనతతో ఇబ్బంది పడుతున్నారని, దీనిని అధిగమించడానికి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలను తప్పకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందనన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నిర్మల ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ శ్రీకాంత్, ఉమాదేవి, మేఘనలు డిస్కవర్ అనంతపురం అనిల్ సహకారంతో శానిటరీ ప్యాడ్లను, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పంపిన గ్రీన్ క్యాలెండర్లను విద్యార్థినులందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల్ ప్రసాద్, కేజీబీవీ ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆసుపత్రికి వస్తే.. పర్స్ కొట్టేశారు

### బాధితురాలు ఆవేదన

### నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఘటన

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోరీల పరంపర యదేచ్ఛగా కొనసాగుతోంది. బుధవారం మధ్యాహ్నం నగరంలోని దక్షిణామూర్తి కాలనీకి చెందిన లక్ష్మీదేవి అనే మహిళ తన ఇంటి వద్ద కాలుజారి కింద పడడంతో వైద్యం కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఓపి కౌంటర్ కు వచ్చింది. అక్కడే కాపు కాసి కూర్చొని ఉన్న గుర్తు తెలియని దుండగులు ఆమె సంచిలో ఉన్న పర్స్ ను దొంగిలించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల కాలంలో దొంగతనాలు యదేచ్ఛగా సాగుతున్నాయని తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైద్యం కోసం వస్తే ఇలా చోరీలతో బెంబేలెత్తిస్తున్నారని బాధితులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తమలాంటి వారికి ఎవరు దిక్కు అంటూ తీవ్ర కన్నీటి పర్యంతం అయది. తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ డిడిని కలిసిన అనంత దివ్యాంగుల సేవా సమితి ప్రతినిధులు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ డిడిని అనంత దివ్యాంగుల సేవా సమితి ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల జిల్లా డీడీగా బాధ్యతలు స్వీకరించిన బి వినోద్ ను వారు కలిసి పుష్పగుచ్ఛం అందించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక చొరవ చూపాలని పిలుపునిచ్చారు. దివ్యాంగులకు అందించాల్సిన సంక్షేమ పథకాలపై ప్రభుత్వంతో మాట్లాడి వారికి అందించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంత దివ్యాంగుల సేవా సమితి నాయకులు ఆంజనేయులు హరినాథ్ రెడ్డి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

### – జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు గా కొ్రటేష్, సంతోష్ కుమార్





రాయదుర్గం, మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా 20వ మహాసభల విజయవంతం సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని చిందనూరు కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన ప్రతినిధుల సమావేశంలో నూతన సమితి సభ్యులను ఎన్నుకున్నట్లు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ వెల్లడించారు. జిల్లా అధ్యక్షులుగా కోట్రెష్ , ప్రధాన కార్యదర్శిగా సంతోష్ కుమార్ , ఉపాధ్యక్షులు గా శామ్యూల్, దేవేంద్ర, కుళాయి స్వామి , సహాయ కార్యదర్శులుగా మోహన్ కృష్ణ , వంశీ కృష్ణ ,ధనుంజయ , కోశాధికారిగా శ్రీనివాస్ తో పాటు 23 మందిని కార్యవర్గ సభ్యులు గా , 53 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నట్లు సంతోష్ కుమార్ ప్రకటించారు.

## ముస్లిం సమాజం కోసం పోరాటం ఆగదు..

### – వక్ఫ్ బోర్డు ఆస్తులను నాశనం చేసిన షకీల్ షఫీ..

### – జామియా మసీద్ పరిరక్షణ సమితి సభ్యులు షేక్ మన్సూర్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ముస్లిం సమాజం కోసం, అభివృద్ధి కోసం తమ పోరాటం ఆగదని జామియా మసీద్ పరిరక్షణ సమితి సభ్యులు షేక్ మన్సూర్ పేర్కొన్నారు. నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షేక్ మన్సూర్ మాట్లాడుతూ.. వక్ఫ్ ఆస్తుల అభివృద్ధికి ముతవల్లి షకీల్ షఫీ చేసిన కృషి ఏంటో చెప్పాలన్నారు. భారతదేశంలోని ఉన్నత పదవులకు కూడా ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు జరిగితే.. ముతవల్లి పదవికి ఎందుకు ఎన్నికలు జరపడం లేదని ప్రశ్నించారు. 41ఏళ్లుగా షకీల్ షఫీ కుటుంబమే ముతవల్లిగా కొనసాగుతోందని ఆరోపించారు. క్రికెట్ డాన్సులు తప్ప, ముస్లిం సమాజానికి ఏం చేశావని మన్సూర్ ప్రశ్నించారు, వక్ఫ్ ఆస్తుల నుంచి ప్రతినెల వస్తున్న బాడుగ ఏం చేశారో సమాధానం చెప్పాలని, ఈద్గా మసీద్ రూంలు పదివేల రూపాయలకే బాడుగకు ఇచ్చి.. తన సొంత బిల్డింగులకు మాత్రం షకీల్ షఫీ 25వేల రూపాయల బాడుగ వసూలు చేస్తున్నారని దుయ్యబట్టారు. తమ పోరాటం ముస్లిం సమాజం కోసమని, తమ స్వంత ప్రయోజనాల కోసం కాదని మన్సూర్ స్పష్టం చేశారు. షకీల్ షఫీ కుటుంబం 1993 నుండి మాపై తప్పుడు కేసులు పెడుతూ.. వేధిస్తున్న మేము ఎప్పుడు భయపడలేదని పేర్కొన్నారు. షకీల్ షఫీ పై ఎవరైనా విలేకరుల సమావేశం పెడితే కేసులు పెట్టడం, బెదిరింపులకు గురి చేయడం తగదని, మీరు ఎన్ని కేసులు పెట్టినా ముస్లిం సమాజం కోసం మా పోరాటం ఆగదని తెలియజేశారు.



## అనంతలో శాశ్వత కరువు నివారణకు చర్యలు చేపట్టాలి

### – కేంద్ర కరువు బృందానికి సిపిఐ, రైతు సంఘం నాయకులు విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లాలో శాశ్వత కరువు నివారణకు చర్యలు చేపట్టాలని కేంద్ర కరువు బృందానికి రైతు సంఘం జిల్లా సమితి విజ్ఞప్తి చేసింది.అనంతపురం రూరల్ మండలంలోని మన్నిల గ్రామంలో బుధవారం పర్యటించిన కేంద్ర కరువు బృందానికి ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున, రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో గత అనేక దశాబ్దాలుగా కరువులు ఏర్పడ్డాయని, వర్షాల సక్రమంగా రాక వేసిన పంటలను పూర్తిగా నష్టపోయి అనేక మంది రైతులు అప్పులు భారాల మోయలేక ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 32 మండలాలు కరువు బారిన పడితే ప్రభుత్వం కేవలం ఏడు మండలానే కరువు మండలాలుగా ప్రకటించింది అన్నారు. కష్టపడి పంటలకు నష్ట పరిహారం కూడా అందించలేదన్నారు. కరువు బృందాలు కరువు వచ్చినప్పుడు పర్యటిస్తూనే గాని ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు . నిత్యం కరువులు గురవుతున్న అనంతపురము జిల్లా రైతాంగ నాదుకోవడానికి శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని, జిల్లాలో పదివేల కోట్లతో ప్రత్యేక నిధులు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతి పంటకు నష్ట పరిహారం ఇవ్వాలని, రైతులకు ఉన్న అప్పులు రద్దు చేయాలని , 50 సంవత్సరాలు పైబడిన పైబడి రైతుకు పదివేల రూపాయలు పెన్షన్ అందించాలన్నారు. గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు. పి రామకృష్ణ , రైతు సంఘం నాయకులు ఎం రామకృష్ణ, ఎం రమేష్, మన్నేల వెంకట రాముడు,నాగేష్, జిపి ఓబిలేసు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా అంజినాయక్ ఎన్నిక



పామిడి. మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా చౌహాన్ అంజినాయక్ ను ఆపార్టీ జిల్లా నాయకుల సమక్షంలో ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు అంజినాయక్ బుదవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసులు, ఆర్ఓ.సింగంశెట్టి విశ్వనాథ్, జిల్లా ఉపాధ్యక్షులు ఓబులయ్య,అసెంబ్లీ కో కన్వీనర్ రామాంజనేయులు, గుత్తి మండల అధ్యక్షులు బ్రాహ్మణపల్లినారాయణరెడ్డి,కె. పెద్దయ్య, ఎంపిక చేసినట్లు ఆయన చేశారు.ఈపదవి కోసం పూజారి లక్ష్మీదేవి, పవన్ కుమార్,సునీల్ కుమార్ యాదవ్, వెంకటరామిరెడ్డి,ఎఆర్ఓ.రాజశేఖర్ గౌడ్, పోటీ పడగా క్రియాశీలక సభ్యులు సీనియర్ నాయకుల బృందం అందురూ కలిసి సమావేశం గావించి, పార్టీ అభివృద్ధికి కోసం ఇప్పటి వరకూ నిరంతరం కృషి చేసినందుకు మరొక్కసారి మండల అధ్యక్షులుగా నీవే వుండాలని ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.నా ఎన్నికను స్వాగతించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యావాదాలు తెలుపుతూ నాయొక్క స్వలాభం చూసుకోకుండా పార్టీలో సీనియర్ నాయకులు అందరినీ కలుపుకొని వెళ్తానని,బీజేపీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి కూటమి వల్ల కలిగే సమస్యలను పరిష్కరిస్తూ బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు..

## ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 6,7 తేదీల్లో శ్రీ కాకుళం జిల్లాలో జరిగే 22వ రాష్ట్ర మహాసభల ను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కొట్రేష్ , సంతోష్ కుమార్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు వారు స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో బుధవారం మహాసభల లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగతను రూపుమాపాలని డిమాండ్ చేశారు. నేటి విద్యార్థులే రేపటి నిరుద్యోగులుగా మారుతున్న సందర్భాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో పేదింటి విద్యార్థులకు విద్యా, వైద్యం , ఉపాధి అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో పరిశ్రమలు లేక ఇతర తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లి జీవన ఉపాధి పొందుతున్న యువతీ యువకులు ఎన్నో కష్టాలకు గురవుతున్నారన్నారు. ఇండస్ట్రియల్ హబ్బులు ఏర్పాటు చేసి స్థానిక యువతకే 70% ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నా , ఇప్పటికే ఏర్పాటు అయిన జిందాల్ , కియా పరిశ్రమల్లో స్థానిక యువతి యువకులకు ఉద్యోగాలు కేటాయించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందని విమర్శించారు. ఉద్యోగాలు ఇచ్చినా , అరకొరగా ఇస్తూ , వారికి పని ఒత్తిడి పెంచుతూ ఉండడంతో నిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆగ్రహించారు.పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు .రాష్ట్రంలో గంజాయి మాదకద్రవ్యాలను నిర్మూలించాలని , రమ్మీ ,బెట్టింగ్ యాప్ లను రూపుమాపాలని , ఆన్లైన్ మోసాలను అరికట్టాలని, మెడికల్ మాఫియాలను నియంత్రించడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని, మెగా డీఎస్సీతో 25వేల పోస్టులను భర్తీ చేయాలని , ఖాళీగా ఉన్న రెండు2.50 లక్షల ఉద్యోగాలను పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 22వ రాష్ట్ర మహాసభల కు యువతీ , యువకులు అశేషంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేవా , రాయదుర్గం తాలూకా అధ్యక్షులు కుమార్ నాయక్ , తాలూకా కోశాధికారి తేజ , ఉపాధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న అన్న క్యాంటీన్ బొలెరో వాహనం

### – ఇద్దరికీ తీవ్ర గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని గుత్తి రోడ్డు సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ వద్ద ద్విచక్ర వాహనాన్ని బొలెరో వాహనం వేగంగా వచ్చి ఢీకొన్న సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. గుత్తి రోడ్డు సమీపంలోని అన్నా క్యాంటీన్ కు బొలెరో వాహనం ద్వారా భోజనాన్ని తీసుకువస్తున్న సమయంలో ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బుక్కరాయసముద్రం మండలం ఎడాపులపర్తి గ్రామానికి చెందిన శ్రీరాముల రెడ్డి, తనుజ్ కుమార్ అనే ఇద్దరికీ గాయాలయ్యాయి. గాయపడిన వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. శ్రీరాముల్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయని వైద్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య ఆధ్వర్యంలో సమావేశం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య (సిపిఐ పార్టీ అనుబంధ సంఘం) ఆధ్వర్యంలో లక్ష్మి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు పావని ప్రసాద్, పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1998లో మహిళా కమిషన్ ఏర్పడిందని, ప్రధానంగా స్త్రీల హక్కులు, కుటుంబ మరియు సమాజంలో వేధింపుల నుండి రక్షణ కల్పించాలని ప్రధాన అంశంతోనే మహిళా కమిషన్ ఏర్పడిందన్నారు. కానీ రాష్ట్రంలో అనేక దృశ సంఘటనలు జరుగుతున్నాయి. విధుల్లో అధికారుల వేధింపులు, అసంఘటిత రంగంలో మహిళలు వేధింపు, మరియు చిన్న ఉద్యోగాలు చేస్తున్న ఉద్యోగాల్లో కూడా అధికారులు వేధింపు, అనేక రూపాల్లో కొనసాగుతుండటం, ఈరోజు పత్రికల్లో కూడా చూస్తున్నాం. మరోపక్క భారతదేశానికి స్వతంత్రం వచ్చిన నేడు నల్ల దొరుల పాలననుండి స్వతంత్రం వచ్చినట్టుగా పూర్తిగా కనబడలేదు. దీనికి కారణం రాష్ట్ర, దేశాలను ఏలుతున్న ప్రజాప్రతినిధులే సక్రమమైన పద్ధతుల్లో పాలను కొనసాగితే మహిళలకు రక్షణ ఉంటాయి. నేడు ఆధునికంగా డ్రోన్ ద్వారా ఏ మూలన అన్యాయం జరిగిన వెంటనే పోలీస్ అధికారులకు తెలుస్తుందని మహిళలకు ధైర్యం చెబుతున్న, మహిళలపై హింసలు కొనసాగుతున్నాయి. అదే విధంగా విధులలో మహిళలకు కావలసినటువంటి వసతులు సమకూర్చలేదు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబ మహిళకు 1500 రూపాయలు నెలకు డబ్బులు వస్తాయని మరి అదే విధంగా తెల్ల రేషన్ కార్డు ఉన్నవారందరికీ కూడా మూడు గ్యాసులు ఉచితంగా ఇస్తారని ఆశల పల్లకిలో మహిళలు ఉన్నారు. కానీ అవి నీటిపై రాతలు గానే ఉన్నాయి. అనేక సమస్యలపై ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి సిద్ధమవుతామని ఈ సందర్భంగా నాయకులు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నాయకురాలు శివమ్మ, మాభూమి, మమత, మొదలగు మహిళలు పాల్గొన్నారు.

## ఏపీ ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం

**మెనూ ప్రకారం భోజనం హుష్ కాకి**

**డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తం.. రోగాల పాలవుతున్న బాలికలు**

**విద్యార్థుల అగచాట్లు పట్టించుకునేవారే కరువు**

**సమస్యలపై ప్రశ్నిస్తే విద్యార్థి సంఘాలకు బెదిరింపులు**





**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పేదింటి బిడ్డలకు వసతి సౌకర్యాలతో కూడిన చదువులు అందిస్తామని ఒకవైపు పాలకులు పదేపదే చెబుతున్నారు. కాని ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపంతో వసతి గృహాలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయి. బాధ్యతలు నిర్వహిస్తున్న వారి స్వలాభాల కారణంగా శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండలం జగరాజుపల్లిలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు వసతి సౌకర్యాలు లేక నాణ్యమైన ఆహారం అందక అనేక అగచాట్లు పడుతున్నారు. వందమంది విద్యార్థినులు చదువుకుంటున్న ఆదర్శ పాఠశాలలో గదులకు గడియలు లేకపోవడంతో విద్యార్థులు భయం భయంగా గడుపుతున్నారు. పాఠశాల వెనుక వైపు చెత్తాచెదారం పేరుకుపోయి దోమలకు ఆవాసంగా మారి రోగాలు వ్యాప్తి చెందుతున్నాయి. కిటికీలకు తలుపులు లేకపోవడంతో చలికాలం విద్యార్థినులు వణికిపోతున్నారు. చల్లటి నీటితో స్నానాలు చేయలేక ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నం అవడంతో డ్రైనేజ్ మొత్తం వసతిగృహం వెనుక భాగాన పొంగిపొర్లు తోంది. మరుగుదొడ్లు దుర్వాసన వెదజల్లడంతో ముక్కుపుటాలు అదిరిపోతున్నాయి. నివసించడానికి యోగ్యమైన పరిస్థితులు అక్కడ కనిపించడమే లేదు. విద్యార్థులు బాధలు వర్ణానాతీతం.

**పక్కదారి పట్టిన మెనూ భోజనం :** పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినులకు మెనూ ప్రకారం తప్పనిసరిగా భోజనం వడ్డించాల్సి ఉన్నా ఒక్కరోజు కూడా మెనూ పాటించడం లేదు. ప్రతిరోజు ఉడికి ఉడకని అన్నం వండి వడ్డిస్తుండడంతో ఆ ఆహారం తినలేక బయట ఎవరికీ చెప్పుకోలేక విద్యార్థినులు సతమతమవుతున్నారు. చేసిన అన్నం సగం తింటూ సగం బయట పారబోస్తున్నారు.

**ఎస్ఎఫ్ఐ తనిఖీలు మరిన్ని సమస్యలు బహిర్గతం :** ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మహిళలు పాఠశాలను తనిఖీ చేయగా అక్కడ చదువుకుంటున్న విద్యార్థులు సమస్యలపై నిట్టూర్చారు. తమ బాగోగులు పట్టించుకునే వారెవరూ లేరని, చలికి వణికి పోతున్న సమస్యలతో సతమతమవు తున్నా విద్యార్థులు పెట్టింది తిని ఉంటున్నామన్నారు. పాఠశాలలో వస్తువులు కూడా మాయమైపోతున్నాయని భయం భయంగా నిజాలు బయటపెట్టారు. స్నానపు గదులకు గడియలు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని ఆవేదన చెందారు. పాఠశాల వెనుక వైపు కుప్పలు కుప్పలుగా చెత్తాచెదారం పేరుకుపోయి దోమలు వృద్ధి చెంది రోగాలు వస్తున్నాయని వాపోయారు. మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతకమైన జ్వరాలు ప్రబలుతున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడే ఉండి చదువుకుందామంటే మౌలిక వసతుల లేమితో ఇబ్బంది పడుతున్నామని, ఇంటికి వెళ్దామంటే పేదరికం వెంటాడుతోందని కన్నీటి పర్యంతమయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.



**ఏపీ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి - ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పవన్ :** జగరాజుపల్లి వద్ద ఉన్న ఆదర్శ పాఠశాల వసతిగృహం సమస్యల వలయంలో చిక్కుకుంది. అక్కడ పరిస్థితులు మా మహిళ నాయకులు చూసి ఎంతో చలించిపోయారు. బాలికలు మౌలిక వసతులు లేకపోవడంతో సతమతమవుతున్నా ప్రిన్సిపల్ రమేష్ బాబు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు తినే ఆహారం అధ్వానంగా ఉందన్నారు. ఉడికీ ఉడకని అన్నం, నీళ్ల సాంబారు వడ్డిస్తుండడంతో విద్యార్థులు కడుపునిండా తిండి కూడా తినలేకపోతున్నారు. హాస్టల్లో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. అసలు మనుష్యులు నివసించడానికి అనుకూలమైన పరిస్థితులు అక్కడ కనిపించడం లేదు. విద్యార్థులు తమ సమస్యలను తెలుపుతూ రాసిన లేఖను ఎస్ఎఫ్ఐ తరఫున కలెక్టర్ చేతన్ కు స్పందనలో సమర్పించాము. కానీ సమస్యలు పరిష్కరించకుండానే పరిష్కరించినట్లు నాకు మెసేజ్ రావడం విడ్డూరంగా ఉంది. సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రిన్సిపల్ రమేష్ బాబు ఇంతవరకు స్పందించకపోవడం బాధాకరం. ప్రిన్సిపల్ రమేష్ బాబు నిర్లక్ష్య ధోరణి విడనాడాలి. ఉన్నతాధికారులు ఇప్పటికైనా సమస్య పరిష్కరించకపోతే పుట్టపర్తికి వస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి ఎస్ఎఫ్ఐ తరఫున సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోతాం.



**ప్రిన్సిపల్ రమేష్ బాబు వివరణ :** పాఠశాల హాస్టల్ లో ఉన్న సమస్యలు నా దృష్టికి ఇప్పుడే వచ్చాయి. ప్రస్తుతం హాస్టల్లో విద్యార్థులు ఉన్నారు. కావున సంక్రాంతి సెలవుల్లో హాస్టల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం.

## ఇంటర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారత విద్యార్థి సమాఖ్య సుదీర్ఘ పోరాటం ఫలితంగా జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలులోకి వచ్చిందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు నందు, హరుణ్ రషీద్ తెలిపారు. బుధవారం స్థానిక ఎస్.కె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. భారత విద్యార్థి సమాఖ్య నిరంతర పోరాటం ఫలితంగా మధ్యాహ్న భోజనం అమలులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ పోరాటంలో భాగంగా విద్యార్థులపై కేసులు నమోదు చేసినట్లు గుర్తు చేశారు. మధ్యాహ్న భోజన నిర్వహణపై కళాశాల యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించి, పథకాన్ని పకడ్బందీగా అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతి అధికారికంగా నిర్వహణ



**పరిగి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తొలి వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు స్వాతంత్ర్య ఉద్యమాలు చేసి జాతి ఉనికిని చాటుకున్న గొప్ప వ్యక్తి వడ్డె ఓబన్న అని జనవరి 11న వడ్డే ఓబన్న జయంతి రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాధికార సమితి నాయకులు వడ్డే హనుమయ్య తెలిపారుఈ కార్యక్రమానికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారా లోకేష్ బీసీ సంక్షేమ మంత్రి సవితమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ భూములను పరిశీలించిన ఆర్డీవో



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మరికొమ్మదిన్నె గ్రామ పంచాయతీలో గల ప్రభుత్వ భూములను ఆర్ డి ఓ వివిఎస్ శర్మ పరిశీలించినట్లు తహసిల్దార్ దేవేంద్ర నాయక్ తెలిపారు. పంచాయతీ వ్యాప్తంగా ప్రభుత్వ భూములు ఎన్ని ఎకరాలు ఉన్నాయన్న విషయాన్ని ఆర్డీవోకు, తహసిల్దార్ రెవిన్యూ సిబ్బంది మ్యాప్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎడిని కలిసిన విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న



**కూడేరు, మేజర్ న్యూస్ :** అనంతపురము జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ నూతన అసిస్టెంట్ డైరెక్టర్‌గా నియమితులయి జాయిన్ అయిన వినోద్‌ను వికలాంగుల జిల్లా కార్యాలయంలో బుధవారం విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న కలిసి బోకే ఇచ్చి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మహిళ అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి, విహెచ్పిఎస్ మహిళ అధ్యక్షురాలు రాప్తాడు, జయమ్మ, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు జానకిరామయ్య, ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట, రామాంజనేయులు, సర్దన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను మార్చి ప్రమాదాలను అరికట్టండి

**- సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రంగా థియేటర్ పక్కన కింద ఉన్న ట్రాన్స్ఫార్మర్ వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే ఆ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను మార్చాలని సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు సిపిఐ నాయకులతో విద్యుత్ ఏడి నరసింహారెడ్డికు, డి-1 ఏ ఈ నాగభూషణం కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాద చారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని, ఇటీవలే ఒక మహిళకు విద్యుత్ షా కొట్టి ఒక చెయ్యి పూర్తిగా కాలిపోయిందని తెలిపారు. ఈ ట్రాన్స్ ఫార్మర్ వల్ల చుట్టుపక్కల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని, రోడ్డుకి ఆనుకొని ఉండడంతో, పాఠశాల,కళాశాలకు, వెళ్లే విద్యార్థులు, నడుచుకుంటూ వెళ్లే వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు ఆ మహిళకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని అదేవిధంగా ఇప్పటికైనా (డిపి) ట్రాన్స్ ఫార్మర్ ను అక్కడ నుండి వెంటనే తొలగించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, వెంకటనారాయణ, చెనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోల లక్ష్మీనారాయణ, చేనేత కార్మిక జిల్లా గౌరవాధ్యక్షులు వెంకటస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజా, పట్టణ నాయకులు బాల రంగయ్య, సురేష్, ఆదినారాయణ, శ్రీనివాసులు, కేశవ, వీరనారప్ప తదితరులు పాల్గొన్నారు.



## ఇరిగిన విద్యుత్ స్తంభం... తృటిలో తప్పిన పెను ప్రమాదం

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని చిన్నకాలువ వీధిలో విద్యుత్ కార్మికుడు స్తంభానికి లైట్ అమరుస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ స్తంభం పక్కకు ఒరిగి ఇరిగి పోయింది.విద్యుత్ కార్మికుడు ప్రక్కకు కిందికి దూకి ప్రాణం రక్షించుకోవడం జరిగింది. విద్యుత్ లైట్ అమర్చేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పిందని కాలనీ వాసులు తెలిపారు. విద్యుత్ స్తంభం ఒరిగిన సమయంలో విద్యుత్ తీగలు తెగి నడిరోడ్డుపై పడ్డాయి. విద్యుత్ సరఫరా లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి కొన్ని దశాబ్దాల క్రితం ఎర్పాటు చేసిన ఇనుప విద్యుత్ స్తంభాలు ఇరిగిపోతున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి నూతన విద్యుత్ స్థంభాలు ఎర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా పాఠశాల యానివర్సరీ వేడుకలు

### హాజరైన సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి, మాజీ శాసనసభ్యులు సుధాకర్.



**మడకశిర, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కదిరేపల్లి గ్రామంలో ఉన్న సేయింటాన్స్ పాఠశాలలో బుధవారం యానివర్సరీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి, మాజీ కాంగ్రెస్ శాసనసభ్యులు సుధాకర్ హాజరయ్యారు.. తొలుతగా తమ .ఆహ్వానం మన్నించి వేడుకల కు వచ్చిన రఘువీరారెడ్డి, సుధాకర్ ను పాఠశాల సిబ్బంది సన్మానించారు.అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా సిడబ్ల్యూ సి సభ్యులు రఘువీర రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లితండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ శాసన సభ్యులు సుధాకర్,పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, పాఠశాల భోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి కాలేశ్వరం ఆశయాలను కొనసాగిస్తాం : నవ్య శ్రీ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ప్రజానీకానికి అభివృద్ధి కొరకు ఆయన చేసిన సేవా కార్యక్రమాలను యధావిధిగా కొనసాగిస్తామని కుమార్తె నవ్య శ్రీ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని సాయి కాలేశ్వర్ ట్రస్ట్ ఆవరణంలో స్వర్గీయ సాయి కాళేశ్వర్ 52వ జయంతి సందర్భంగా శిల్ప కాళేశ్వర్, కుమార్తె నవ్య శ్రీ, టిడిపి నాయకులు నివాళులు అర్పించి ఆయన పెనుకొండలో సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. విదేశీయ డాక్టర్ల చే మెడికల్ క్యాంప్ నిర్వహించిన శిల్ప కాళేశ్వర్, కుమార్తె నవ్యశ్రీ షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ సభ్యులు సాయి కాళేశ్వర్ కుమార్తె నవ్యశ్రీ కు గుర్రం స్వారీ లో జాతీయ స్థాయిలో అవార్డు వచ్చినట్లు ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం నవ్యశ్రీ ను పలువురు అభినందించారు. సాయి కాళేశ్వర్ స్వామి ఆశయాలను, సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని శిల్పా కామేశ్వర్, నవ్యశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు శ్రీరాములు, రమణమ్మ, పులుగూర శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, తోటగేరిగోపి, కురబ నంజుండ బోయ నంజుండ చంద్రకాంతమ్మ, శరణ్య, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

### ముక్కోటి వైకుంఠ ఏకాదశి

## మహోత్సవాలకు తరలి రండి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు మహా మహా అద్భుతంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు ఈ నెల 10వ తేదిన ఉ.6 నుండి రాత్రి 10 గం.వరకు జరుగుతుందని, కసాపురం. గుంతకల్లు పట్టణ పల్లె ప్రజలు కర్నూల్ జిల్లా కర్నాటక భక్తులు ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలని ఇదే మా ఆహ్వానంగా భావించాలని ప్రార్థిస్తూ బుధవారం ఆలయం ట్రస్ట్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు వైకుంఠ ఏకాదశి రోజు ఏర్పాట్లు గురించి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఎక్కడ ఇవ్వకుండా అల్పాహారం ప్రసాదాలు అన్న ప్రసాదం క్యూ లైన్ లో చేయాల్సిన ఏర్పాట్లు గురించి సాంస్కృతిక కార్యక్రమాలు హైదరాబాదు వారిచే దీక్షిత్తుల సుబ్రహ్మణ్యం శ్రీ కంఠ గాయకులు భక్తి గానాలహరితో భక్తులకు కన్నుల విందు ఏర్పాటు చేయడం, ఉత్తర ద్వారం దేవస్థానానికి ఉండడం ఎక్కడ లేని స్వామి అమ్మవారిని రాత్రి 12 నుంచి ఉ. 5 గం. సంవత్సరంలో ఒక్కసారి తెరచు మోక్షద్వారం దేవాను దేవతలు దర్శించు ద్వారం ఉండటం( గడప )దర్శనం ఉదయం నుండి భక్తులకు ఏర్పాటు చేయడం ఈ దేవస్థానం విశిష్టత అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు శంకర మురారి కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు. అనంతరం తలారి శకుంతలమ్మ పరశురాముడు మాట్లాడుతూ లక్ష్మి నారాయణ స్వామి దేవస్థానం కసాపురంలో వెలయడం



మనందరి భాగ్యంగా భావిస్తూ ఎన్నో జన్మల భక్తుల పుణ్యం పలం దేవస్థానం భూమి పూజ నుండి నేటి వరకు భక్తి శ్రద్ధలతో 4సం.లు ఒక యజ్ఞం తపస్సు మాదిరిగా ఆలయ పనులు మరియు నిర్మాణంలోనే (నిత్య అన్నదానం)నిత్య అన్న ప్రసాద వితరణ 10.1.25 కు 2 సం. కాలం ప్రతిరోజు 300 మందికి పైన నిత్య అన్న ప్రసాదం స్వీకరిస్తున్నారని తెలియజేయడానికి సంతోషిస్తూ శ్రీ లక్ష్మి నారాయణ స్వామి వెన్నంటు ఉండి ఇంతటి కార్యం దిగ్విజయంగా జరిగిందని సంతోషంగా తెలియజేస్తున్నామన్నారు. ప్రతిష్ట 10 నెలలు కాలంలోనే ప్రజలకు భక్తులకు అనుకున్న వారి కోరికలన్నీ నెరవేరుతున్నాయని తెలుపుతూ భక్తులు వారి ముడుపులు దేవస్థానానికి ఇవ్వడం జరుగుతుంది. 14 భూమండలాలకు ఆదిదేవుడు సర్వంతమైన సృష్టి లయకారుడైన జగన్నాథ స్వామి దేవాలయం మనం దర్శించడం అసలైన ముక్కోటి వైకుంఠం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దర్శించి మోక్షం పొందాలని దర్శించి మోక్షం పొందాలని వారు కోరారు.

## నల్లగొండ్రాయనిపల్లి హరికృష్ణను పరామర్శించిన టిడిపి నాయకులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని నల్లగొండ్రాయనపల్లి టీడీపీ సీనియర్ నాయకుడు హరికృష్ణ ఆరోగ్య సమస్యతో అనంతపురంలోని యమర్తి హాస్పిటల నందు చికిత్స తీసుకుంటుండగా టిడిపి మండల కన్వీనర్ సిద్దాలింగప్ప, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డివి ఆంజనేయులు, చకార్లపల్లి శ్రీరాములు, టీడీపీ పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, జనసేన నాయకుడు రంగేపల్లి నాగరాజులు కలిసి ఆరోగ్య సమస్య చికిత్స గురించి తెలుసుకొని పరామర్శించడం జరిగినది. త్వరగా కోలుకొని క్షేమంగా ఇంటికి రావాలని ఆకాంక్షించారు.

## తల్లికి వందనం పథకాన్ని అమలు చెయ్యాలి

### - పిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని, 85 లక్షల తల్లులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని పి.ఎస్.యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని బీఎస్ఆర్ బాలుర పాఠశాల వద్ద తల్లికి వందనం అమలు చేయాలి అని విద్యార్థులతో కలిసి పిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నీరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థులకి తల్లిదండ్రులకి యువగళం పాదయాత్రలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మేనిఫెస్టో లో తల్లికి వందనం ఇస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఈ విద్యా సంవత్సరం కాకుండా వచ్చే విద్యా సంవత్సరం నుండి తల్లికి వందనం అమలు చేస్తామని నిర్ణయాన్ని తప్పుపట్టారు. కూటమి ప్రభుత్వ మాటలు నమ్మి లక్షల మంది తల్లులు పెంచుకున్న ఆశలను అడియాశలు చేశారని మండిపడ్డారు. ప్రతి విద్యార్థికి పథకాన్ని అమలు చేస్తాం అని చెప్పి, ఇప్పుడు మళ్ళీ వచ్చే ఏడాది నుంచి అమలు చేస్తాం, అంటూ మోసం చేయడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం గురించి పునరాలోచించి ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేసి, పేద మధ్య తరగతి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 3,580 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ యు ధర్మవరం పట్టణ అధ్యక్షులు నందకిషోర్, భరత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడికి ఆర్థిక సహాయం అందించిన ఆకుల విజయ్ కుమార్



**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండల కేంద్రంలోని ఉయ్యాలకుంటలోని తలారి పుల్లయ్య రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. స్పందించిన టిడిపి నాయకుడు ఆకుల విజయకుమార్ బాబు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయంను అందించారు.కూటమి ప్రభుత్వం తరపున మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సహాయాన్ని అందేలా చూస్తామని తెలియజేశారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** వారది చారిటబుల్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు, జనసేన పార్టీ అధికార ప్రతినిధి నిమ్మకాయల రాము పుట్టిన రోజు సందర్భంగా మహనీ యుల మార్గంలో జనసేన కార్యక్రమం నిర్వహిస్తూ మహనీయురాలు సావిత్రిబా పూలే జన్మదిన వేడుకలు లో భాగంగా నెలరోజుల పాటు సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకున్నాను అని అన్నారు. అందులో భాగంగా 10 మంది టీచర్లకు సన్మానం చేయాలని దీనికి ముఖ్య అతిథిగా ఏనుగుల సత్య చైతన్య రాయలు ఆహ్వానించినట్లు వారి పేర్కొన్నారు. అలాగే మహనీయురాలు సావిత్రిబాపూలే జయంతి వేడుకల లో భాగంగా ఈనెల పొడవున జన్మదిన వేడుకలు చేసుకోవాలని జనసేన సైనికులకు పిలుపునిచ్చారు. ఆ మహనీయురాలు చరిత్రను జీవిత చరిత్రను తెలియజేస్తూ ఉపాధ్యాయులను సత్కరించుకోవడం జరుగుతుందన్నారు. మన అందరి ధర్మం గురువే దైవం అని చెప్పిన మా తల్లిదండ్రుల ఆశీర్వాదాలతో ఈ కార్యక్రమం చేస్తున్నానని తెలిపారు.

## యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా శెట్టిపి జయచంద్రా రెడ్డి ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శిగా ధర్మవరం పట్టణానికి చెందిన ప్రస్తుత శ్రీ సత్యసాయి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి ఎంపికయ్యారు. బుధవారం రోజున కాకినాడ నగరంలోని పి. ఆర్. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నందు జరిగిన 17వ రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభల నందు యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం ఏకగ్రీవంగా ఆయన్ను రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయడం జరిగింది. శెట్టిపి జయచంద్రా రెడ్డి యుటిఎఫ్ కార్యకర్త స్థాయి నుండి ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శిగా, కోశాధికారిగా, గౌరవ అధ్యక్షులుగా, అధ్యక్షులుగా, ఉమ్మడి అనంతపురం జిల్లా ఎఫ్ఏపిటి ఓ చైర్మన్ గా పనిచేసి, ప్రస్తుతం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఆయన ఉమ్మడి జిల్లాలో ఉత్తర ప్రాంతం (అనంతపురం జిల్లా) నుండి కాకుండా దక్షిణ ప్రాంతం (సత్యసాయి జిల్లా) నుండి 50 సంవత్సరాల తర్వాత మొట్ట మొదటి సారి రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికవ్వడం పట్ల యుటిఎఫ్ ధర్మవరం జోన్ నాయకులు రామకృష్ణ నాయక్, ఆంజనేయులు, లక్ష్మయ్య, అమర్ నారాయణ రెడ్డి, రాంప్రసాద్, హరికృష్ణ, బిల్లే రామాంజనేయులు, సాయిగణేష్, రామాంజనేయులు, హరిశంకర్, మేరీవర కుమారి, లతాదేవి, నాగేంద్రమ్మ, రమీజాబీ, నాగిరెడ్డి, జనార్ధన్, కిషోర్, మైనుద్దీన్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



## అధికారులు న్యాయం చేయండి

రొద్ధం, మేజర్ న్యూస్ : రొద్ధం గ్రామానికి చెందిన ఉమా శంకర్, భార్య పద్మావతి, మా భూ సమస్యను పరిష్కరించాలని బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో డిటి చంద్రశేఖర్ కు విన్నవించారు. రొద్ధం పొలం సర్వే నంబర్ 166 – 13లో 4 ఎకరాల 85 సెంట్లు గల అసైన్ డ్ భూమిని ప్రభుత్వం నిరుపేదగా గుర్తించి పట్టా మంజూరు చేసిందని ఉమా శంకర్ భార్య పద్మావతి తెలిపారు. ఆ భూమిలో ముళ్ల కంపులు తొలగించి చదువును చేసి ఉపాధి హామీ పథకంలో గుంతలు తవ్వించి నాటించిన పలు రకాల మామూలు చెట్లను షరీఫ్ కుటుంబ సభ్యులు తొలగించినందుకే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపాడు. షరీఫ్ కు ప్రభుత్వం ఇచ్చిన సర్వే నంబర్ 166-14 లో4 ఎకరాల10 సెంట్లు భూమిని ఆక్రమించుకోలేదని ,166-13 లో 4 ఎకరాల 85 సెంట్లు భూమిని సాగు చేసుకున్నాను నాకు న్యాయంచేయాలని అధికారులు కోరాడు. ఈ విషయంపై డిటి చంద్రశేఖర్ కు వివరణ కోరగా రికార్డులు పరిశీలించి అర్హులైన రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్సీకి సన్మానం



మడకశిర, మేజర్, న్యూస్ :స్థానిక పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బుధవారం మడకశిర టి ఎన్ టి యూ సి అధ్యక్షులు రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమం లో భాగంగా ఆయన గుండుమల తిప్పేస్వామి ను కంబలిహారము తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , జిల్లా ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు మంజునాథ్, జిల్లా లింగాయత్ దుర్గేష్, కౌన్సిలర్ ఉమాశంకర్, మీడియా కోఆర్డినేటర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనాన్ని పాటించాలి...

### – ఎంఈఓ శ్రీనివాసులు

రామగిరి మేజర్ న్యూస్: విద్యార్థులకు మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనాన్ని అందించాలని రామగిరి మండలం విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పిఆర్ కొట్టాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి భుజించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాలలోని మౌలిక వసతుల గూర్చి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాల రికార్డులను పరిశీలించి, తగు సూచనలు చేశారు.



# రైతుల సమన్వయంతో రీసర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : ఆర్డిఓ సువర్ణ

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామ పట్టణ ప్రాంతాల్లో రైతుల సమన్వయంతో అధికారులు భూములను రిసర్వే చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ అధికారులకు సూచించారు . ఆమె బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం లో డివిజన్ లోని తహసీల్దార్లు, డి. ఐ. సర్వే, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు, డిప్యూటీ తహసీల్దార్లు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములు, రోడ్డులు, దేవాలయాలు, మసీదులు, చర్చులు, అనగా టో పోగ్రాఫికల్ లు ను గ్రామ పటము నందు గుర్తించాలనీ. రైతుల సర్వే నెంబర్ లును రి సర్వే లో అనగా యల్. పి. యమ్ లు గా పిలవబడుతాయనీ, రైతుల భూములు హద్దులు /గట్లు సమస్యలును, పరిస్కారం చేయాలని, రోవర్స్ ద్వారా సర్వే నిర్వహించడం గ్రామ సర్వేయర్ల ,గ్రామ రెవిన్యూ అధికారులు సమన్వయము తో పనిచేయాలనీ. కొండలు, వాగులు, చెరువులు మొదలగు వాటిని



గుర్తించాలనీ. ఈ రీ. సర్వేను ప్రజలందరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని, తెలియజేసారు .అధికారులు, రైతులు సమిష్టి గా పని చేసి రీ సర్వే కార్యక్రమంలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా, రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డి. ఏ ఓ జిలాని , డీ టీ లు మనోజ్ కుమార్ రెడ్డి, మంజుల, స్వాతి పుట్టపర్తి తాసిల్దార్ అనుపమ , కొత్తచెరువు నీలకంఠ రెడ్డి, ఒడిసి అనంతచారి, బుక్కపట్నం షాబుద్దీన్ నల్లమడ, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల పాలిట ఆశాదీపం సీఎం రిలీఫ్ ఫండ్

### – చెక్కుల పంపిణీలో కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల పాలిట ఆశాదీపంగా మారిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. నియోజకవర్గంలో ని 16మంది బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 22.75 లక్షల చెక్కులను ఆయన బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగాలతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవడా నికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక చేయుత నిస్తోందన్నారు. ముఖ్యమైన ఆపరేషన్లకు అవసరమైన సాయం అందిస్తూ... పేదలపాలిట అపార సంజీవనిగా కీర్తింపబడుతోందని కొనియాడారు. అనంతరం ఆయన బ్రెయిన్ ఫీవర్ తో మరణించిన రాయదుర్గం మండలం, జుంజురాంపల్లి గ్రామానికి చెందిన రెప్పకట్ల మంజుల భర్త రామాంజినేయులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 1.20 లక్షలు ,కడుపు లో ఇన్ఫెక్షన్ వల్ల పూర్తిగా మంచానికి పరిమితం అయిన సల్మా కుటుంబానికి రూ. 4,24,405 లు , ఆక్సిడెంట్ లో 3 నెలల పాటు కోమాలో ఉన్న కనేకల్లు మండలం,మారెంపల్లి గ్రామానికి చెందిన కొనకొండ్ల రవి కుటుంబానికి రూ. 5,36,636 లు . ఇలా మొత్తం 16 మందికి గాను రూ. 22,75,609 ల ముఖ్యమంత్రి సహాయనిధిని ఆయన పంపిణీ చేశారు.

## పట్టణంలో అక్రమ కర్ణాటక మద్యం పట్టివేత

మడకశిర, మేజర్, న్యూస్ : అనంతపురం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నాగ మద్దయ్య ఆదేశాల మేరకు బుధవారం ఎక్సైజ్ సీఐ ప్రసాద రావు, ఎస్ ఐ శంకర్ తమ సిబ్బందితో కలిసి పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా ఓ మారుతి ఓమ్ని కారులో కర్ణాటకకు చెందిన 328 డిప్స్ 90ఎమ్మెల్ ఒరిజినల్ ఛాయిస్, డీలక్స్ విస్కీ, టెట్రా ప్యాకెట్లు లభ్యమైనట్లు ఎక్సైజ్ సీఐ ప్రసాద్ రావు ఎస్సై శంకర్ తెలిపారు.నిందితులు పట్టణం లోని ఎస్సి కాలానికి చెందిన నంజప్ప మరియు మారుతిలుగా పోలీసులు గుర్తించారు. నిందితులను జెఎఫ్ సిఎమ్ మడకశిర కోర్టుకు ముద్దాయిలను హాజరుపరచగా వారికి 14 రోజుల రిమాండ్ విధించారని సీఐ ప్రసాద్ రావు, ఎస్ ఐ శంకర్ తెలిపారు. ఈ ఎక్సైజ్ పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లోకేష్ పర్యటన విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : విద్యాశాఖ ,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ గురువారం గన్నవరం నుండి నేరుగా సాయంత్రం4:00 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం కు చేరుకుంటారని, ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలకడానికి పుట్టపర్తి నియోజవర్గ ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, కోరారు. పుట్టపర్తి విమాన శ్రేయము నుండి రోడ్డు మార్గాన కొత్తచెరువు, ధర్మవరం మీదుగా అనంతపురంలో చేరుకుంటారని అక్కడ జరిగే నందమూరి బాలకృష్ణ నటించిన చిత్రం “డాకు మహారాజ్ సినిమా ఫ్రీ రిలీజ్ ఈవెంట్” లో ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ,కొత్త చెరువు మీదుగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు రోడ్డు మార్గాన అనంతపురం కు వెళ్తున్న సమయంలో టీడీపీ, బిజెపి, జన సేన కుటుంబ సభ్యులు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని వారు కోరారు. అదేవిధంగా ఈవెంట్ కు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రివ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాట ఈ సినిమా ఈవెంట్ లో పాల్గొంటారు. తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,మాహిళలు ,నారా లోకేష్ బాబు కి కొత్తచెరువు మండలం సర్కిల్ నందు ఘనంగా స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు.

## విద్యుత్ సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట

నంబులపూలకుంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యుత్ సమస్యను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ 48 గంటలలో పరిష్కరించారు. ఎన్ పి కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యుత్ సమస్య ఉందని హెచ్ఎం శిరీష, సీనియర్ ఉపాధ్యాయులు రామాంజులు యాదవ్ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ విద్యుత్ డీఈ తో మాట్లాడి తక్షణం సమస్య పరిష్కరించాలని తెలపడంతో విద్యుత్ ఏఈ సాలెహా బాషా తన సిబ్బందితో పాఠశాల నందు ఉన్న సమస్యను పరిష్కరింప చేశారు. ఉపాధ్యా యులు రామాంజులు యాదవ్ మాట్లాడుతూ కందికుంట వెంకటప్రసాద్ విద్యాలయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉందని, గతంలో కస్తూరి లికల విద్యాలయం నందు విద్యార్థుల కోసం ఇన్వర్టర్, కంప్యూటర్లు, బోధనా సామాగ్రి అందజేశారని తెలిపారు. అందుకుగాను పాఠశాల విద్యార్థుల తరఫున స్కూల్ కమిటీ చైర్మన్ బాబ్జి ఉపాధ్యాయులు శివయ్య ,సందీప్, రమణా నాయక్, రమణ, గోవర్ధన్ రెడ్డి, వరలక్ష్మి, జ్యోతి సిబ్బంది స్కూల్ నందు విద్యుత్ సమస్య శాశ్వతంగా పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఉత్తర ద్వారం నుంచి స్వామి దర్శనం



పామిడి , మేజర్ న్యూస్ : మండలకేంద్రమైన పామిడి పట్టణంలోని శ్రీఅనంత గజ గరుడ లక్ష్మీనారాయణ దేవాలయం తగ్గుదేవాలయయంలో ఈనెల 10వ, తేదీ శుక్రవారం వైకుంఠ ఏకాదశిమి కావడంతో దేవాలయ ఉత్తర ద్వారం తలుపులు తెరవడం జరుగుతుందని దేవాలయం కమిటీ బుధవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ అనంత గజ గరుడ లక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో ఉదయం ఆరు గంటలకు విష్ణు సహస్ర పారాయణం,7. 30గంటలకు పల్లకి సేవ అనంతరం మంత్రపుష్పం మహా మంగళ హారతి, ఉదయం 8 గంటల నుంచి భక్తులకు ఉత్తర ద్వారం నుంచి సర్వదర్శనము,రాత్రి 8 గంటలకు ఊయల సేవ 9 గంటలకు మహామంగళహారతిఏకాంత సేవ,భక్తాదులందరూ దేవదేవుని దర్శనం చేసుకుని శ్రీ అనంత గజ గరుడ లక్ష్మీనారాయణ స్వామి అనుగ్రహం పొందగలరని, ఈకార్యక్రమం సంవత్సరానికి ఒక సారి జరుగుతుందని, ఇలా కొన్ని దశాబ్దాల నుంచి జరుగుతున్నట్లు, ప్రతి ఏటా తెలుగు రాష్ట్రల నుంచే కాకుండా కర్నాటక, మహారాష్ట్ర నుంచి కూడా వేలాది మంది భక్తులు ఉత్తర ద్వారం నుంచి దేవుని సర్వదర్శనము కోసం పాల్గొని ముడుపు చెల్లించు కుంటారని కమిటీ వారు పేర్కొన్నారు.కావున దేవుని కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## రామగిరి ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా డిఎంహెచ్ఓ




రామగిరి మేజర్ న్యూస్: మండలంలోని ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డి ఎం హెచ్ ఓ ఫిరోజాబేగం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి యొక్క రిజిస్టర్ లను కూడా తనిఖీ చేశారు. డి ఎం హెచ్ ఓ ఫిరోజాబేగం మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. డీఎంహెచ్వో ఫిరోజా బేగం కు రామగిరి ఆరోగ్య కేంద్ర సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ తులసి, ఫార్మసీ ఆఫీసర్ బిఎస్ ఆంజనేయులు, సి హెచ్ ఓ శారదామని, ల్యాబ్ టెక్నీషియన్ ఇంతియాజ్, ఎఫ్ ఎన్ ఓ సాయి లీల , నారాయణ , గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగునాడు అంగన్వాడి ట్రేడింగ్ యూనియన్‌లో చేరిన అంగన్వాడీ కార్యకర్తలు

హిందూపురం మేజర్ న్యూస్: ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు బుధవారం తెలుగు నాడు అంగన్వాడి ట్రేడ్ యూనియన్ లో హిందూపురం అంగన్వాడీ కార్యకర్తలు చేరడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు నాడు అంగన్వాడి ట్రేడింగ్ యూనియన్ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన కోరికలను ప్రభుత్వంతోనే వివరించి సమస్యలను పరిష్కరించడానికి తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ ఎప్పుడూ ముందుంటుందని అదేవిధంగా అంగన్వాడీలకు ఆనాడు, నేడు న్యాయం చేసేది కేవలం తెలుగుదేశం పార్టీని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ వెంకటేష్ , రాష్ట్ర అంగన్వాడీ ప్రధాన కార్యదర్శి వెంకటలక్ష్మి, రాష్ట్ర తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ అధ్యక్షురాలు గడ్డం అనంతలక్ష్మి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లి లక్ష్మీనరసమ్మ, జాయింట్ సెక్రెటరీ వీణ , అనంతపురం అంగన్వాడి పార్లమెంటరీ అధ్యక్షురాలు దళవాయి రమాదేవి, సీకేపల్లి ప్రాజెక్టు కార్యదర్శి సుజాత ,హిందూపురం కార్యదర్శి జి. లావణ్య పాల్గొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలందరూ కూడా తెలుగు నాడు సభ్యత్వము నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.



## యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలను ఇంకెప్పుడూ నియమిస్తారు?

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్నా యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలను నియమించకపోవడంతో, విద్యా వ్యవస్థ కుంటుపడిందని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో17 యూనివర్సిటీలలో రెగ్యులర్ విసి- రిజిస్టర్లకు నియామ కాలు చేపట్టలేదని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంతవర కు ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఒక సెమిస్టర్ పూర్తి అయినప్పటికీ ఫీజు రియంబర్స్మెంట్ ఇంకా అందించలేదని ,బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ. 15,000 చొప్పున ఇస్తానని తల్లికి వందనం ఇవ్వకుండా 99 కే కోటరు మద్యం ఇవ్వడం మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తు మీద లేదా అని ఆయన కుటుంబ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కుల రాజకీయాలు యూనివర్సిటీలలో స్థాపన ధ్యేయంగా కూటమి



ప్రభుత్వం ఆలోచనలో ఉన్నట్టు అలాంటి ఆలోచన ఉంటే ఆ ఆలోచన ను విర మింప చేసుకోవాలని డిమాండ్ చేశారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విదేశాలకు సైతం గవర్నమెంట్ స్కూలు పిల్లలను పంపించి అక్కడ ప్రసంగం చేసే దిశగా అడుగులు వేసినట్టుగా ప్రభుత్వ విద్యార్థుల అభివృద్ధి మీద దృష్టి సాధించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కళాశాలలో జరుగుతున్న ఆత్మహత్యలను ఆపాలని ప్రభుత్వ టీచర్ల మీద కక్ష సాధింపు చర్యలను ఆపి వారికి జీతాలు ఒకటో తారీకున జమ అయ్యేలా చూడాలని కూటమి ప్రభుత్వానికి ఆయన హితవు పలికారు.

## మనుస్ డాన్స్ అకాడమీ తృతీయ వార్షికోత్సవ సంబరాలు

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ హై స్కూల్ కు ఎదురుగా ఉన్న మనుస్ డాన్స్ అకాడమీ తృతీయ వార్షికోత్సవం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులు, విద్యార్థులు తల్లిదండ్రుల సమక్షంలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ ఆరుద్ర శ్రీనివాస్, ప్రముఖ ఆస్ట్రాలజర్ కుంచెపు గంగరాజు, నటరాజ స్వామికి పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అతిథులు మాట్లాడుతూమనుస్ డాన్స్ అకాడమీ స్థాపించిన ఈ మూడు సంవత్సరాల కాలంలో మన కదిరి ప్రాంతాన్ని, ఇక్కడి విద్యార్థులను జిల్లా, రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో ఎన్నో కళా వేదికల మీద నృత్య ప్రదర్శన ఇచ్చి కదిరి ప్రాంతానికి ఎనలేని కీర్తిని తీసుకు వచ్చారన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులకు ప్రోత్సాహం ఇస్తున్నటువంటి తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కళా రంగంలో చేస్తున్నటువంటి సేవలకు ఈ మధ్యనే స్థాపించినటువంటి శ్రీ పద్మావతి ట్రస్ట్ కు తాము అన్ని విధా లుగా అండగా ఉంటా మని తెలియజేసి కేక్ కటింగ్ చేశారు. నిర్వాహకులు డాక్టర్ తేపల్లె మనోహర్ మాట్లాడుతూ కదిరి ప్రాంతంలో గత మూడు సంవత్సరా లుగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ నృత్య కళను జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రముఖ కళా వేదికల పై, అంతేకాకుండా ప్రముఖ టీవీ ఛానల్ లో ఢీ షో, శ్రీదేవి డ్రామా కంపెనీ, డాన్స్ కర్ణాటక డాన్స్, చంద్రముఖి 2, జపాన్, సైందవ్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ల లో కదిరి విద్యార్థులతో డాన్స్ ప్రదర్శన



ఇప్పించామని తెలియ జేశారు. అంతేకా కుండా ఈ మధ్య కాలంలో ఏపీ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి సెలక్షన్స్ కదిరిలోనే జరిపి ఈనెల 19,20వ తారీకులలో పంజాబ్ రాష్ట్రంలోని ఘర్షంకర్ లో జరిగే 15వ జాతీయ డాన్స్ స్పోర్ట్ ఛాంపియన్షిప్ కు కదిరి విద్యార్థులను, రాష్ట్రంలోని వివిధ జిల్లాల విద్యార్థులను తీసుకెళ్తున్నట్లు తెలిపారు. అనంతరం కళా రంగంలో తాను చేసిన సేవలకు గుర్తింపుగా డాక్టరేట్ తీసుకున్న ఆరుద్ర శ్రీనివాస్ని, అలాగే ముఖ్య అతిథి కుంచపు గంగరాజుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర బీసీ నాయకులు వడ్డే బాబు, భాజపా పట్టణ అధ్యక్షుడు పీట్ల రామకృష్ణ, ఒడిసి జ్ఞాన సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కృష్ణమోహన్ రెడ్డి మ మాస్టర్స్ చిన్ను, వినోద్ , విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వెంచర్లకు దీటుగా.. అహుడ ఎంఐజి లేఔట్‌లు

### బ్రౌచర్లను ఆవిష్కరించిన అహుడ చైర్మన్ టిసి వరుణ్, జేసీ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సంపూర్ణ భద్రత.. సకల సదుపాయాలు.. అత్యాధునిక వసతులతో కూడిన ఫ్లాట్ తీసుకోవాలనుకున్న ప్రజలకు అహుడ ఎం ఐ జి లేఔట్ ఒక సువర్ణ అవకాశమని అహుడ చైర్మన్ టిసి వరుణ్ అన్నారు. బుధవారం స్థానిక అహుడ కార్యాలయంలో ఆయన జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అహుడ అధికారులతో కలిసి కూడేరు, గుత్తి, మడకశిర ప్రాంతాల్లో వేసిన ఎం ఐ జి లేఔట్ బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ వరుణ్ మాట్లాడుతూ.. ఎం ఐ జి లేఔట్ లలో 40 అడుగుల సిమెంట్ కాంక్రీట్ (సి.సి.) రోడ్లు, డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్, ఇ.ఎల్.ఎస్.ఆర్. తో నీటి సరఫరా, సీవెజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్.టి.పి) తో భూగర్భ మురుగు కాలువ పైపులైన్లు, కరెంట్ సదుపాయాలు, వర్షపు నీటి కాలువలు, వీధి దీపాలు పార్కులు, బయలు స్థలములో పచ్చదనాన్ని అభివృద్ధి వంటి సకల వసతులతో ఈ లేఔట్ లను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని, కావున ప్రజలు అహుడ కల్పిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అహుడ చైర్మన్ వరుణ్ కోరారు. జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ మాట్లాడుతూ.. నిర్ణీత గడువులోపు మౌలిక సదుపాయాలను కల్పిస్తామని, ఇప్పటికే ఆ దిశగా కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇచ్చామన్నారు.



## విమానాశ్రయాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా పర్యటనకు తెలుగుదేశం జాతీయ నాయకుడు, మంత్రి లోకేష్ రానున్న తరుణంలో సత్యసాయి విమానాశ్రయంలో ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రత్న పరిశీలించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి డి.ఎస్.పి, శ్రీనివాసులు, ఎస్ బి సీఐ బాలసుబ్రమణ్యం, ఎయిర్పోర్ట్ సీఐ, విమానాశ్రయ సిబ్బంది తో కలిసి ఆమె బుధవారం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం లోకేష్ పర్యటనలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి భద్రత ఏర్పాట్లను నిర్వహించాలని అధికారులకు సూచించారు. పుట్టపర్తి విమానాశ్రయం, కొత్తచెరువు, ధర్మవరం, బత్తలపల్లి ,దాటేయేంత వరకు రోడ్డు మార్గాన పోలీసుల బందోబస్తు, ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.



# కరవుతో అనంతపురం జిల్లా రైతులు సర్వం నష్టపోయారు

## - కనీసం పశుగ్రాసం కూడా ఈసారి దక్కలేదు - మా జిల్లా రైతులకు 112కోట్లు ఇచ్చి ఆదుకోండి

## - కరవు బృందానికి ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా అధ్యక్షుడి విజ్ఞప్తి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తీవ్ర వర్షాభావం, కరవు పరిస్థితుల కారణంగా అనంతపురం జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోయారని.. వారిని ఆదుకోవాలని కేంద్ర కరవు బృందానికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడి వెంకటశివుడు యాదవ్ విజ్ఞప్తి చేశారు. రాప్తాడు ప్రాంతంలో పర్యటిస్తున్న కేంద్ర కరవు బృందాన్ని వారు కలిశారు. జిల్లా వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులతో తీవ్రంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. అనంతపురం జిల్లాలో ఈ ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితులతో అన్ని రకాల పంటలు దెబ్బతిన్నాయన్నారు. జిల్లాలో ప్రధాన పంట అయిన వేరుశనగతో పాటు ఇతర పంటలు కీలక దశలు ఉన్న సమయంలో వర్షం కరవక ఒకసారి, మరోసారి భారీ వర్షాలు కురిసి ఇంకోసారి దెబ్బతీశా యన్నారు. పంట చేతికొచ్చే దశలో సకాలంలో వర్షాలు కురవకపోవడంతో వచ్చిన కొద్దిపాటి దిగుబడి కూడా తడిసిపోయిందన్నారు. వర్షానికి తడిసిన వేరుసనగ దుంగలు కుళ్లిపోయి పశుగ్రాసానికి పనికిరాకుండా పోయాయన్నారు. ముఖ్యంగా వేరుశనగ పంటకు కీలకమైన సమయాల్లో వర్షం కురవకపోవడంతో మొగ్గలు, కాయలు కట్టే దశలో వేరుశనగ పంట దిగుబడి పూర్తిగా దెబ్బతినడంతో జిల్లాలోని రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అదే విధంగా వేరుశనగతో పాటు ఇతర పంటల కీలక దశల్లో వర్షాలు ఎక్కువై పంటల దిగుబడి బాగా తగ్గిపోయిందన్నారు. ఇలా జిల్లాలోని అన్ని మండలాల్లో తీవ్ర వర్షాభావ




పరిస్థితులతో రైతులు తీవ్రంగా నష్టపోయారని కేంద్ర బృందానికి వివరించారు. జిల్లా అధికారులు శాఖల వారీగా గత ఖరీఫ్ సీజన్‌లో అన్ని మండలాల్లో పంట నష్టపరిహారం కోసం రూ.112.05 కోట్ల వరకు ఆర్థిక సహాయం అందించాలని నివేదిక ఇచ్చారన్నారు. రైతులను వీలైనంత వరకు ఆర్థికంగా ఆదుకోకపోతే.. ఆ ప్రభావం ఈ ఏడాది కూడా ఉంటుందని వివరించారు. జిల్లాలో ప్రకటించిన కరువు మండలాల్లోనే కాకుండా పంటలు పూర్తిగా దెబ్బతిన్న మిగిలిన మండలాల్లో కూడా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి, వెంకటశివుడు యాదవ్ వారికి విజ్ఞప్తి చేశారు.

# భూమికోసం రైతన్న కష్టాలు..

## - నా భూమి నాకు ఇప్పించండి అంటూ అధికారులతో మొరపెట్టుకున్న రైతన్న

## - సంవత్సరాలు గడుస్తున్న పరిష్కారం చూపనీ అధికారులు

## - న్యాయం చేయకపోతే సిఎం ఆఫీసు ముందర ఆత్మహత్య చేసుకుంటాలి

తాడిపత్రి మేజర్ న్యూస్: భూమికోసం రైతన్న పడుతున్న కష్టాలు అంతా ఇంతా కాదు. నా భూమి నాకు ఇప్పించండి అంటూ కావేటి సముద్రం గ్రామానికి చెందిన గడ్డం నాగేశ్వర్ రెడ్డి తాసిల్దార్ వద్ద మొరపెట్టుకున్నారు. సంవత్సరాలు గడుస్తున్న తన సమస్యకు అధికారులు పరిష్కారం చూపు లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.తాడిపత్రి మండలం కావేరిసముద్రం గ్రామంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్నినిర్వహించారు. అయితే అదే గ్రామానికి చెందిన రైతు గడ్డం నాగేశ్వర్ రెడ్డి తన మెడలో ఒక బోర్డు వేసుకుని గత 5 సంవత్సరాల నుంచి నాకు న్యాయం జరగలేదంటూ ఏ అధికారి వద్దకు వెళ్లిన స్పందన లేదని, నాకు న్యాయం చేసి నా భూమిని ఇప్పించాలంటూ రైతు నాగేశ్వర్ రెడ్డి బోర్డు వేసుకుని రెవెన్యు సదస్సు కార్యక్రమంలో కనిపించడంతో అక్కడున్న వారంతా అవాక్కయ్యారు. తహసీల్దార్ రజాక్ వలీకి తన భూమిని పాస్ పుస్తకంలో ఎక్కించాలని వినతి పత్రం అందించగా అర్జీకి స్వీకరించిన అధికారులు విచారణ చేస్తామని రైతు నాగేశ్వర్ రెడ్డికి బదులిచ్చారు. అనంతరం రైతు నాగేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత 5 సంవచరాల నుంచి తిరగని కార్యాలయం లేదన్నారు. అధికారుల దృష్టికి ఎని సార్లు తీసుకువెళ్లిన ప్రయోజనం లేదన్నారు. చివరికి ప్రభుత్వం మారిన తరువాత విజయవాడకు వెళ్లి మంత్రి నారా లోకేష్, మంత్రి అనగాని



సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అక్కడి నుంచి ఇక్కడికి నోటీసులు వచ్చాయన్నారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదని వాపోయారు. న్యాయం జరగక పోతే సీఎంఓ కార్యాలయం ముందరే ఆత్మహత్య చేసుకుంటానని ఆవేదన వ్యక్తం చేశారు.

తాసిల్దార్ వివరణ: రైతు నాగేశ్వర్ రెడ్డి మొర విన్న తహశీల్దార్ రజాక్ వలీ మీడియాతో మాట్లాడుతూ కావేరిసముద్రం సర్వే నెంబర్ 733లో 14.53 ఎకరాలు ఉందన్నారు. అందులో 13.20 ఎకరాలకు 7 మందికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు మిగులు భూమి క్రింద 1.32 ఎకరాలు ఉందని మిగత విస్తీరణం కోసం 7మంది పట్టాదారులకు నోటీసులు ఇచ్చామని తెలిపారు. విచారణ చేసి న్యాయం జరిగేలా చూస్తన్నారు.

# హనుమాన్ చాలీసా పారాయణ పోటీల్లో రఘు సైనిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : హనుమాన్ చాలీసా పారాయణ ప్రచార సమితి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వారు నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణ పోటీలలో రఘు సైనిక్ స్కూల్ బృంద గానంలో తృతీయ స్థానం దక్కించుకుంది. ఈ సందర్భంగా ప్రమోద్ స్వామి పిల్లలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉండగాణంలో పాల్గొన్న విద్యార్థులకు పత్రాలను అందజేశారు.

# హ్యూమన్ మెటా న్యూమో వైరస్ పట్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

## - జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుంది .. వైద్యులు

కదిరి, మేజర్ న్యూస్: హ్యూమన్ మెటా న్యూమో వైరస్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కేంద్ర రాష్ట్ర ఆరోగ్య శాఖ దేశ ప్రజలకు పలు సూచనలు చేసిందని కదిరి ఏరియా ఆసుపత్రి సూరింటెండెంట్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రజలు ఈ వైరస్ పట్ల ఆందో ళన చెందవద్దని ఏటు వంటి పరిస్థితులను అయినా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కేంద్ర రాష్ట్ర ఆరోగ్య శాఖ సిద్ధంగా ఉందని ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ మీడియా ముఖంగా తెలియజేశారన్నారు. జనసేన పార్టీ ఇంచార్జి భైరవప్రసాద్ సూచన మేరకు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ఏర్పాటు చేస్తున్న ఐసోలేషన్ బెడ్స్ గురించి మాట్లాడటం జరిగిందన్నారు. ఆయన స్పందిస్తూ ఈ హ్యూమన్ మెటా న్యూమో వైరస్ పట్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ వైరస్ పట్ల భౌతిక దూరం పాటించడం, మాస్క్ ధరించడం, చేతులను క్రమంగా సబ్బుతో కడుక్కోవడం వంటి చిన్న చిన్న సూచనలు పాటిస్తే సరిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ కుటాల , ఐటివింగ్ కోఆర్డినేటర్ పొరకాల రాజేంద్ర ప్రసాద్,గణేష్ నాయక్, సోము శేఖర్, సాయినాథ్,కార్తీక్,సాయి ప్రతాప్, సాయి,అరవింద్,సింహాద్రి,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ ను కలిసిన యువ నాయకుడు భోగే భార్గవ్ రెడ్డి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి లోని ఆయన నివాసంలో అనంతపురం జిల్లాకు చెందిన వైఎస్ఆర్సిపి యువ నాయకుడు,లా-స్టూడెంట్ వ్యాపారవేత భోగే భార్గవ్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లాలో పార్టీ బలోపేతానికి నాయకులు కృషి చేయాలని యువ నాయకుడు భోగే భార్గవ్ రెడ్డికి సూచించారు.

# షాపు రూముల వేలం వాయిదా

రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని పాతబస్టాండ్ ఎదురుగా ఉన్న కూరగాయలు మార్కెట్ లోని ఏ ,బీ బ్లాక్ లోని 40 షాపు రూముల వేలం వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి తెలిపారు. ఈ రూములకు 8 వ తేదీని వేలం వేయడానికి ప్రకటన జారీ చేసినా .. వేలంలో పాల్గొనడానికి ఎవరూ రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు . టెండర్ వేలం వేసే తేదీని ముందుగానే ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు.

# దళితులపై దాడి... పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దిగుబత్తినివారిపల్లి కి చెందిన జ్యోతి, వీరనారాయణ, లక్ష్మీ నరసమ్మ, శివన్న లను దారిలో అడ్డగించి కులం పేరుతో దూషించిన నాగరాజు, ప్రతిభ ల పై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ గోపికి బుధవారం బాధితులతోపాటు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యు లు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరు గంగులయ్య, ఆరుద్ర శ్రీనివాసులు, నియోజ వర్గ కమిటీ సభ్యుడు రవీంద్ర, కిష్టప్ప, సిపిఐ మండల కార్యదర్శి రెడ్డప్ప, శంకర నారాయణ, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య లో ఘనంగా భేటీ సమ్మాన్

## - రెస్పెక్ట్ ద గర్ల్స్ స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కమ్మ భవన్ శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా భేటీ సమ్మాన్ - రెస్పెక్ట్ ద గర్ల్స్ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వనజ అక్కమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అమ్మాయిలు మరియు స్త్రీల యొక్క పాత్ర చాలా ముఖ్యమైనదని, ఒక కుటుంబం బాగుపడాలంటే ఆ కుటుంబంలోని తల్లి కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వనజ అక్కమ్మ మాట్లాడుతూ సమాజం ఎప్పుడైతే బాలికలను గౌరవిస్తుందో అప్పుడే సమాజాభివృద్ధి, దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బాలికలకు టచ్ -డోంట్ టచ్ అనే కార్యక్రమం మీద అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ విశ్వనాథ్ మాట్లాడుతూ నేటి బాలికలే రేపటి సమాజ సృష్టికర్తలని, ఉందన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ రాధాకృష్ణ నాయుడు, డీన్ రిషిబాల, అసిస్టెంట్ డీన్ ముత్యాలన్న, క్యాంపస్ ఇంచార్జ్ రామకృష్ణ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

